వ్యాప్తం త్రివిష్టపం దేవాస్తేన కాతరాం గతాః ।
సేంద్రావిస్మయ చిత్తాశ్చ గురుమామంత్ర్య యత్నతః ॥ 37

ఆ తపోతేజము స్వర్గమును ఆవరించెను. ఆ దేవతలు కాతుర గొన్న; ఇంద్రాది దేవతలు ఆశ్చర్యచకితులై ప్రయత్న పూర్వకముగా దేవగురు బృహస్పతిని ఆమంత్రించిరి.

దేవాః ఊచుః - దేవతలు పలికిరి

ప్రోచుః ప్రాంజలస్సర్వే తేజః కారణమద్భుతం ।
తపోభిర్బాధతేస్మాన్వైస్వర్గస్థానేపి సద్గురో ॥ 38

దేవతలందరూ అద్భుతమగు ఆ తేజస్సును గూర్చి తమ ఆచార్యునికి వివరించిరి. సద్గురువరా! ఆ తపోజ్వాల స్వర్గము నందు గల మనలను బాధించుచున్నది.

ఏడవ అధ్యాయము

శ్రీపంపా విరూపాక్షేశ్వరుల వివాహము

ఋషయ ఊచుః – ఋషులు ప్రశ్నించిరి.

తతః కిమకరోత్పంపా విప్రకూటే మహానగే ।
తస్యాశ్చరిత్రమతులం శుభద వక్తుమర్హసి ॥ 1

ఆ తర్వాత, విప్రకూటమను ఆ మహా పర్వతమున పంపా ఏమి చేసెను? అసాధారణమైన, శుభదాయకమూ అయిన ఆమె చరితమును చెప్పుటకు నీవే సమర్థుడివి.

క్షేత్రపాల ఉవాచ – క్షేత్రపాలుడు తెలిపెను.

తతః పంపా గుహాయాం సా సుస్థిర పరమాసనే ।
ఇతః పరంచ చక్షుర్భ్యాం పుమాం సం నావలోకయే ॥ 2

అపుడు పంపా గుహయందు సుస్థిరముగా పరమాసనమున కూర్చుని, ఇకముందు ఈ కన్నులతో పర పురుషుని చూడను,

అత్ర క్రూరాస్సమా యాంతి తపోభంగకరాస్సదా ।
తేన మే విఫలా జాతాః క్రియాస్సర్వాస్సరస్తటే ॥ 3

ఇచట తపోభంగము చేయుటకై సదాక్రూరులు వచ్చుచుందురు. అందుచే ఈ సరసితటమున ఇంతకాలము చేసిన నా తపము విఫలమయ్యెను.

త్యక్త్వేదం పరమం గుహ్య స్థానమన్యత్సమాశ్రయే ।
ఇత్యాలోచ్యోత్తరే తీరే కాసారం పాపనాశకం ॥ 4

ఈ స్థానమును త్యజించి పరమ రహస్యమైన వేరొక స్థానము ఆశ్రయించెదను అని ఆలోచించి ఉత్తర తీరమున గల పాపనాశక కాసారమునకు వెడలెను.

తదుత్తరే గుహాం రమ్యాం రహో యోగ్యాం నిరీక్ష్యసా ।
మనో హి హేతు స్సర్వేషామింద్రియాణాం ప్రవర్తనే ॥ 5

ఆ ఉత్తర దిశ యందు గల సుందరమూ యోగ్యమూ అయిన గుహను చూసిన ఆమె! అన్ని ఇంద్రియ వికారములకు మనస్సే కారణమని నిశ్చయించు కొనెను.

మనస్సమాధినాప్యస్మిన్ స్నాత్వాతప్తుం సమారభే ।
ఇదం మనోహరం పుణ్యం మనుద్వేగకరం మమ ॥ 6

సరోవరమున స్నానము చేసి మనస్సును స్థిరగొలిపి, తపమును ఆరంభించెను. ఈ స్థానము మనోహరము పుణ్యప్రదము అయియున్నది. నాయందు ఉద్వేగ వికారములు కలుగకున్నవి.

యోగ్యం తీర్థంభవత్యేవేవం నిశ్చిత్య సత్వరం ।
మానసే సరసి స్నాత్వా పంపానిశ్చల మానసా ॥ 7

ఇది యోగ్యమైన తీర్థమని మనసున ఆలోచించి వెంటనే సరస్సు నందు స్నానమాచరించిన పంపా నిశ్చల మానసయై,

గుహాయాం దేవపూజ్యాయాం వివేశ పరయా ముదా ।
నిశ్చలా తప్త మారేభే శివధ్యాన పరాయణా ॥ 8

అత్యంత సంతోషమున దేవపూజ చేయ గుహలో ప్రవేశించెను. దృఢ మనస్సుతో శివధ్యాన పరాయణయైన పంపా తపస్సును మరల ఆరంభించెను.

త్రికాలార్చనయా సమ్యక్సమాధిపరనిష్ఠయా ।
సిద్ధస్వస్తిక గోపద్మ వరాదీన్పరికల్ప్యచ ॥ 9

త్రికాలముల యందు శివార్చన చేయుచూ సమాధి యందు నిష్ఠగలదై, సిద్ధ, స్వస్తిక, గోపద్మ మొదలగు ఉత్తమ చిహ్నాలను పరికల్పన చేయుచూ.

శివనామాని సర్వాణి స్వాంగేన్యస్య సుముద్రయా ।
భస్మ రేఖాంకిత లసత్ఫాలస్థల విరాజితా ॥ 10

శివనామములన్నిటిని తన శరీరమున ఉత్తమ ముద్రల ద్వారా నిలిపి, భస్మరేఖలు లలాటమున విరాజిల్లు చుండగ

రుద్రాక్షాభరణైర్యుక్తా మౌనమాలంబ్య యత్నతః ।
మనోవాక్కాయజాన్ దోషాన్ సంహృత్య పరమేశ్వరి ॥ 11

ఆ పరమేశ్వరి రుద్రాక్షాభరణములతో అలంకృతురాలై, ప్రయత్నపూర్వకముగా మనో, వాక్, కాయములచే కలిగిన దోషములను సంహరించి.

నిర్గుణాష్టాంగ యోగేన సమారాధయదీశ్వరం ।
తతస్సంపూజయామాస షడ్లింగాని యథాక్రమం ॥ 12

త్యగోత్రోద్భవయైన కన్య పంపను అక్షత స్వయముగా వివాహము చేసి ఇచ్చెను.

పౌత్రాయ ధీమతే ।
విరూపాక్షాభిధాయచ ॥ 40

సదాశివుని ముది మనమడు, శ్రీరుద్రుని మనముడు, మహేశ్వరుని సుతుడూ, ధీమంతుడైన విరూపాక్ష యను వరునికి పంపను వివాహము చేసి ఇచ్చెను.

హేమ కూటాద్రి గేహాయ సద్యోజాత సుగోత్రిణే ।
తదా మంగళసూత్రం శ్రీశంకరః కన్యకా గళే ॥ 41

హేమకూటాద్రియందు నివసించువాడు. సద్యోజాత గోత్రజునికి, సుతను నివ్వగ, శ్రీశంకరుడు కన్యకంఠమునకు మంగళసూత్రమును,

బబంధ మహాదాశీర్భిస్సర్వ మంగళ దాయకం ।
జగుర్గంధర్వపతయోన నృతుశ్చప్సరోగణాః ॥ 42

అందరి మహాశీర్వాదముతో మంగళదాయకమైన మాంగల్యమును కట్టెను. గంధర్వుల యజమాని చెప్పగ అప్సరల సమూహము నర్తించెను.

గీతావాదిత్ర భేర్యాదీన్ వాదయంతం పరస్పరం ।
మహోత్సవం తదాచక్రుర్భోజనాద్యైరనే కదా ॥ 43

గీతములు పాడువారు, భేరి మొదలగు వాద్యములను మ్రోగించుచూ, పరస్పరులు మహోత్సవమందు పాల్గొనుచూ, బహువిధమగు భూరి భోజనాదులను భుజించిరి.

వస్త్రాలంకార భూషాద్యైరన్యోన్యం సమలంకృతాః ।
వివాహ శుభదం కృత్వా విరూపాక్ష వరాజ్ఞయా ॥ 44

వస్త్రాలంకార భూషణాదులచే చక్కగా అలంకరించుకొని వివాహమును శుభదాయకముగా చేయుటయే గాక, విరూపాక్షుని ఆజ్ఞవలె,

స్వం స్వంధామ యయుస్సర్వేదేవాద్యా ఋషయస్తదా ।
పంపయా శ్రీవిరూపాక్షో రేమే తత్ర ముదాన్వితః ॥ 45

దేవతలు మరియు ఋషులందరూ తమ తమ నివాసములకు వెడలిరి. అచట శ్రీవిరూపాక్షుడు పంపాదేవితో సంతోషముగా రమించెను.

భక్త్యాప్రాహ పతిం సాధ్వీ వరం రహసి సంస్థితా ।
త్వాము ద్దిశ్య బహూనబ్దాన్ తపస్సిద్ధ్యర్థమగ్రతః ॥ 46

సాధ్వియైన పంపా తనపతితో రహస్యము నందు భక్తితో ఇలా వరము అడిగెను. నిను గూర్చి చాలా సంవత్సరముల తపస్సిద్ధి కోసమే.

నిరాహారా దివారాత్రం స్థితాత్వత్ప్రాప్తయే శివ ।
తస్మాన్మమాభిధాం దేహి క్షేత్రస్యాస్య మహేశ్వర ॥ 47

నిరాహారాముతో రాత్రింపగళ్లు నిన్ను పొందుట కనియే శంభో, తపము చేసితిని. అందుచే మహేశ్వరుడా ఈ క్షేత్రమునకు నా పేరును ప్రసాదించుము.

యాచమానాం శివః పంపాం సంతోష్యచ ముహుర్ముహుః ।
దత్తవాన్ వరమత్యంతం భార్యాయై ప్రీతిముద్వహన్ ॥ 48

అని వేడిన పంపాంబికను శివుడు మరల మరల సంతోష పరచి అత్యంత ప్రేమతో భార్యకు అత్యుత్తమ వరమును ప్రసాదించెను.

తదాదితశ్శుభంక్షేత్రం పంపాభిధమ భూతలం ।
యస్మిన్ సరసి సా పంపాస్నాతాభక్తి సమన్వితా ॥ 49

అపుడు ఆ క్షణముచే శుభప్రదమగు ఆ క్షేత్రము "పంపా క్షేత్ర"మని పేరుపొందెను. ఏ సరస్సు నందు పంపాంబిక భక్తితో స్నానము చేసెనో,

పంపాసర ఇతి ఖ్యాతిరభూత్తస్య మహర్షయః ।
క్షేత్రేస్మిన్ సకలాదేవా నివసంతి సదామలా ॥ 50

మహర్షులారా! ఆ సరోవరము పంపా సరోవరమనే ఖ్యాతి నొందెను. ఈ క్షేత్రమున సర్వదా పరిశుద్ధులైన దేవతలు నివసించెదరు.

వృక్షరూపాయక్ష నాగాః కిన్నరాః కోకిలాదయః ।
గంధర్వామృగ సంఘాశ్చ బ్రహ్మాద్యాస్తీర్థ రూపిణః ॥ 51

యక్షులు, నాగులు, వృక్షరూపమును దాల్చిన, కిన్నరులు, కోయిలాది పక్షులైరి, గంధర్వులు హరిణ సమూహమైన (జింకలు) బ్రహ్మదులు తీర్థరూపమున వెలిసిరి.

సిద్ధాః పాషాణ రూపాశ్చ, కామధేన్వాదయో ద్రుమాః ।
ఋషయః కపిరూపశ్చా తృణగుల్మ లతాదయః ॥ 52

సిద్ధులు, పాషాణ రూపము దాల్చిరి. కామధేను మొదలగునవి కల్పవృక్షములైనవి. అటులనే ఋషులు కోతిరూపమును గడ్డి, పొదలు, లతలై విరూపాక్షుని సన్నిధిన నిలిచిరి.

పాలనే మారణే సృష్టౌ కారణంత్వమేవహి ।
వరాన్ దేహి మనోభీష్టాన్ శరణాగత వత్సలే ॥ 13

పాలన, మారణ మరియు సృష్టికి నీవే కారణురాలివి. శరణాగత వత్సలవైన హే దేవీ నా మనోభీష్టములను తీర్చు వరములను ప్రసాదింపుము.

లోకయిత్వా మహావిష్ణుం దైత్య సంహారణాయ వై ।
కృత్వా సుఖం త్రిలోకానాం పరిపాలయమాం శివే ॥ 14

శివానీ! దైత్య సంహారార్థమై మహావిష్ణువును మేల్కొలుపుము. త్రిలోకములకు సుఖములను కలిగించి, నన్ను పరిపాలింపుము.

అన్యద్వరం వృణేదేవి. వ్యాధకం రోమహర్షణం ।
శృణుష్వైకం దర్శనాదేవ సంతోష స్వమజాయత ॥ 15

దేవీ! నా హృదయము నందు కలిగిన మరొక వరమును వినుము. నీ దర్శన మాత్రమున సంతోషముతో రోమాంచనము కలుగును.

అతోమే పుత్రికాభూత్వా పూతం కురు వరార్థినం ।
శంకరస్త్వత్తపస్యా స్వయమేవాగమిష్యతి ॥ 16

అందుచే నా పుత్రికగా జన్మించి ఈ వరార్థిని పవిత్రునిగా చేయుము. నీ తపన వలన శంకరుడు స్వయముగా వచ్చును.

తేన మే సకలబాధా నాశం యాంతి న సంశయః ।
సదా దయా తే మయ్యేవ వర్ధతామభివర్ధతాం ॥ 17

దీనచే నా అన్ని ఆటంకములు నాశమగును అనుటలో సందేహము లేదు. నా యందు నీ దయా ఎప్పుడూ వర్ధించు చుండనీ.

ఆశ్రితానాం కల్పవల్లీ మాం త్యజేథా న సర్వథా ।
ప్రార్థయంతం ఇత్థం ప్రాహ భక్తానుగ్రహ దాయినీ ॥ 18

ఆశ్రితులకు కల్పవల్లివైన నన్నెప్పుడూ దూరము చేయకుము. ఇలా ఏకవిధముగా ప్రార్థించుచున్న బ్రహ్మకు భక్తానుగ్రహ దాయినియైన.

దేవీ ఉవాచ - దేవీ ఇలా పలికెను

తథాస్తుతే చతురానన జనిష్యే తవమందిరే ।
దాక్షాయణ్యే మహాప్రాప్తే విరూపాక్షో భవిష్యతి ॥ 19

ఓ చతురాననా! నీ అభీష్టము వలె నీ గర్భమున జనించెదను. అందముగా కన్యలా గల నాకు తన్వను నన్ను పొందుటకనియే విరూపాక్షుడై వచ్చును.

తదాహం తవసద్గర్భే జనిష్యే చతురాననా ।
ఇతిదత్వా వరంతస్మై దేవీ చాంతర్దధే ద్విజాః ॥ 20

చతుర్ముఖా! అపుడు నీ గర్భమున జనించెదనుయని వరము నిచ్చి విప్రులారా! దేవి అంతర్ధానమయ్యెను.

తతో విష్ణుం సముత్థాయ జఘానాసురపుంగవౌ ।
తస్మా బ్రహ్మోదరే జాతా దేవీ దేవైస్తుతా సతీ ॥ 21

ఆపైన విష్ణువు యోగనిద్రతో మేల్కొని అసురద్వయులైన మధుకైటభులను సంహరించెను. అందుచే దేవతలచే స్తుతింపబడి. "సతీ"గా యున్న ఆమె బ్రహ్మోదరమున జనించెను.

ఇతిసర్వం మయాదివ్యం కథితం సచ్చరిత్రకం ।
శ్రోతుమిచ్ఛత కించాన్యద్వక్ష్యామి భగవత్కథాం ॥ 22

ఇలా దివ్యమూ, సచ్చరితమూ అయిన కథానకము నాచే చెప్పబడెను. వేరేదైన భగవత్కథా వినుటకు ఇష్టమున్న వేరొక కథను చెప్పెదను.

ఋషయః ఊచు - ఋషులు చెప్పిరి

త్వద్వాక్యామృత నిష్యందైర్వయమానంద నిర్భరాః ॥ 23

నీ మాటల అమృతధారచే మనం అతులిత ఆనందమును పొందితిమి.

కథాంబ్రూహి మహేశస్య హేమకూట వాసినః ।

క్షేత్రపాల ఉవాచ

నత్వాదౌ శ్రీవిరూపాక్షం వక్ష్యామి పరమాముదా ॥ 24

హేమకూటనివాసియైన మహేశుని కథను తెలుపుము. క్షేత్రపాలుడు పలికెను. మొదట శ్రీవిరూపాక్షునికి నమస్కరించి పరమ సంతోషమున తెలిపెదను.

క్షేత్రేస్మిన్ సంప్రకాశంతే నగాః పుణ్యతమాశ్శుభాః ।
మతంగో మాల్యవాంశ్చైవ ఋష్యమూకాభిధో గిరిః ॥ 25

ఈ క్షేత్రము నందు అత్యంత పుణ్యకరమగు శుభదాయక మైన మతంగ, మాల్యవాన్, ఋష్యమూకాది పర్వతములు శోభించుచున్నవి.

కిష్కింధాద్రిర్హేమకూటః పంచైతే పుణ్యగోచరాః ।
అత్ర ద్వారాణి చత్వారి పంచక్రోశాత్మకే పురే ॥ 26

కిష్కింధ, హేమకూటయును ఐదు పుణ్యగోచర పర్వత ములు ఈ పంచక్రోశాత్మక పురమునకు నాల్గుద్వారములు గలవు.

సూర్యం సప్రార్థయామాస సతీలోకహితార్థినీ ।
తతస్సూర్యోదయశ్చాభూన్మాధవ్యా వాక్యతః క్షణాత్ ॥ 92

లోకహితకారిణియైన ఆ సతి సూర్యుని ప్రార్థించెను. మాధవి మాటవలన సూర్యుడు ఆ క్షణమునే ఉదయించెను.

ఉభయోర్వరదానాని కృత్వా విష్ణ్వాదయ స్సురాః ।
క్షేత్ర యాత్రాం తదా కృత్వా స్వం స్వంధామ యయుర్ముదా ॥ 93

విష్ణువే మొదలగు దేవతలు ఇద్దరికీ, (మాధవీ - మాండవ్య) వరము నిచ్చి అనంతరము క్షేత్రయాత్రను ముగించి తమ తమ స్థానములకు సంతుష్టమానసులై వెడలిరి.

మాధవీ పతిమాలింగ్య యయౌ గేహం శివాజయా ।
బుభోజేఖిలాన్ భుక్త్వాభోగాన్ దేవైస్సుదుర్లభాన్ ॥ 94

మాధవీ పతిని అలంగించి ఈశ్వరాజ్ఞచే ఇంటికి వెడలెను. దేవతలచేతనూ పొందనసాధ్యమగు సర్వసుఖములను ఈ లోకమున అనుభవించిరి.

పత్యాసహ యయౌ సాధ్వీకైలాస మందిరం ।

క్షేత్రపాల ఉవాచ -

అద్యాపి వర్తతే క్షేత్రం పతి సంజీవనౌషధం ॥ 96

సాధ్వీమణి పతితో శివుని సాన్నిధ్యమైన కైలాసమునకు వెడలెను. క్షేత్రపాలుడు తెలిపెను. పతి సంజీవనియైన ఆ క్షేత్రము ఇప్పుడూ గలదు.

మాండవ్యోస్తి సమీపేతు గుహాయాం సుస్థిరాసనం ।
మాఘే మాసే సితే పక్షే దాష్టమ్యాం సోమవాసరే ॥ 97

సమీపమున గల గుహాయందుం స్థిరాసీనుడై మాండవ్యుడు తపమున మగ్నుడై వెలసియున్నాడు. మాఘ మాసపు శుక్ల పక్షము అష్టమీ సోమవారము.

స్నానం కుర్యాదత్ర తీర్థే పశ్చాన్మాండవ్య దర్శనం ।
యః కరోతి సపూతాత్మా ముక్తిమేతి న సంశయః ॥ 98

ఈ తీర్థమున స్నానమాచరించి తర్వాత ఋషి మాండవ్యుని దర్శనం చేయవలెను. ఎవరు చేసెదరో అతడు పవిత్రాత్ముడై ముక్తిని పొందుటలో సంశయమే లేదు.

సూత ఉవాచ - సూతుడు తెలిపెను.

ఇత్యుక్త్వా క్షేత్రపాలస్తు స్నాత్వా సప్తర్షి భర్యుతః ।
మాండవ్యం పూజ యిత్వా తుయాత్రార్థం ప్రయయౌముదా ॥ 99

అని చెప్పి, క్షేత్రపాలుడు సప్తర్షుల సమేతముగా స్నానము చేసి మాండవ్యమునినీ పూజించి, సంతసించి యాత్రార్థముగా ప్రయాణించిరి.

మాధవీ చరిత మద్భుతం చ యోబోధయ త్యనిశ మగ్రణీ స్సతాం।
సాధయత్యఖిల లోక సంపదో మోదమేతి గిరీశాలయేచ సః ॥100

సజ్జనులందు శ్రేష్ఠుడైన వాడు. మాధవి యొక్క అద్భుత చరితమును బోధించునో, అతడు సకల లోకసంపదను పొందును అంతేగాక కైలాసము నందూ ఆనందమును పొందును.

ఇతి శ్రీస్కాంధపురాణే హేమకూటఖండే పంపామహాత్మ్యే
కాంచనతీర్థ ప్రశంసా యాం మాండవ్యాశ్రమ - మాధవీ
పాతివ్రత్యమహిమ వర్ణనం నామ త్రయో వింశోధ్యాయః
అను స్కాందపురాణపు హేమకూట ఖండము నందలి
పంపామహాత్యము నందు
కాంచన తీర్థ ప్రశంస, మాండవ్యాశ్రమము, మాధవీ పాతివ్రత్య
మహిమ వర్ణనయను ఇరవై మూడవ అధ్యాయము
సంపూర్ణము.

ఇరవై ఎనిమిదవ అధ్యాయము

విరూపాక్షునిచే జాంబవతునికి వరప్రదానం

సూత ఉవాచ - సూతుడు తెలిపెను.

తతో జాంబవతీశస్య క్షేత్రం ప్రాప్య మహర్షయః।
క్షేత్రపాలం సమావీక్ష్య భక్తినమ్రధియా బ్రువన్ ॥ 1

మహర్షులు జాంబవతీశుని క్షేత్రమును చేరిన తర్వాత, క్షేత్రపాలుని వీక్షించి భక్తి నమ్రతలతో ఇలా పలికిరి.

ఋషయః ఊచుః ఋషులు అడిగిరి.

కథం నామా భవ జాంబవతేశ్వర ఇతి ప్రభో।
విచిత్రమిదమాఖ్యానం బ్రూహి త్వం శిష్యవత్సల ॥ 2

స్వామీ! జాంబవతేశ్వరయను పేరు ఎలా గలిగెను? శిష్యులైన మాయందు ప్రీతిగలవాడా! ఆశ్చర్యకరమగు ఈ వాఖ్యానమును తెలుపుము.

తత్తస్సర్వం మిదం జ్ఞాత్వా కరిష్య మొద్య సంస్మృతేః।
ఇతి తేషాం వచస్సమ్యక్ జ్ఞాత్వాలోచ్య యథామతి ॥ 3

దీనిని తెలుసుకొని మేము దానినే గుర్తుచేసుకొనుచూ ఆచరించెదము. వారి సరియైన మాటలను విని ఆలోచించి తనకు తెలిసినంత,

అఘోరస్యాస్యమహత్మ్యం వక్తుంసముపచక్రయె।

క్షేత్రపాల ఉవాచ -

పురాసిద్భువి పౌలస్త్యో రావణా లోకరావణః ॥ 4

క్షేత్రపాలుడు అఘోరుని మహిమను చెప్పనుపక్రమించెను. పూర్వము భూమియందు పులస్త్యున వంశమున రావణుడు. జనించెను. ఇతడు లోకమును దుఃఖమునందు ముంచెను.

పులస్త్య ననువాడు బ్రహ్మ మానస పుత్రులందొకడు. కృత యుగపు అంత్యభాగమున పుట్టి మేరుపర్వత క్రిందిభాగమున తపమాచరించు చుండెను. తృణబిందు ముని పుత్రిక 'గో' ఇతని పత్ని వారి సుతుడు విశ్రవసుడు.

తస్మానసం చ తేనేదం సలేభే నిర్వృతిం జగత్।
జగత్క్షేమం చింతయతో బ్రహ్మణో నాసికాంతరాత్ ॥ 5

అతనిచే దుఃఖమునకు గురియగుచున్న ఈ జగతి నివృత్తిని పొందలేదు. లోకక్షేమమును గూర్చి చింతించు చున్న బ్రహ్మని ముక్కు ద్వారముచే,

ఋక్ష రూపధరః కశ్చదగ్రత స్సమజాయత।
తం దృష్ట్వావా భీషణాకారం ఋక్షరూపధరం విధిః ॥ 6

భల్లూక రూపమును ధరించి వాడొకడు పుట్టెను. ఆ భయంకర ఆకారమును చూసి బ్రహ్మడు

విస్మయం పరమం లేబే తదుత్పత్తిమచింతయత్।
అయం జృంభార వజ్జా తస్మాజ్జాంబద దాహ్వాయః ॥ 7

ఆశ్చర్యపడెను. ఆతని పుట్టుక గూర్చి ఆలోచించెను. గట్టిగా ఆవలించినపుడు పుట్టి అంగాంగములను వెడల్పు చేసి గాత్రమును పెంచుకొన్నందుకు ఇతని పేరు జాంబవ అని అగుగాక అని,

ఇత్యుక్త్వా పద్మజస్తస్య బలం వీక్ష్య సవిస్మయః।
పుత్రమాలింగ్య హర్షేణ ముమోచానందనా జలమ్ ॥ 8

పలికిన పద్మ సంభవుడు. అతని బలమును ఆశ్చర్యమున చూసి సుతుని సంతోషముగా ఆలింగించుకొని ఆనంద భాష్పము లను కార్చెను.

జాంబవాన్ పితరం దృష్ట్వా ప్రోవాచ ప్రణిపత్యతం।

జాంబవాన్ ఉవాచ -

సృష్టస్త్వయా కుతస్తాత్ పరమానంద నిర్భర ॥ 9

జాంతవంతుడు తండ్రిని చూసి నమస్కరించి ఇలా పలికెను. అత్యంత ఆనందమును సంభ్రమించుచున్న పితా! నేను నీచే ఎందుకు సృష్టించ బడితిని?

అద్వితీయ స్వరూపో హ మృషాకృతి రకల్మషః।
మయి కార్యం కిమస్తేశ దాతుమాజ్ఞామి హోర్హసి ॥ 10

భల్లూకము వంటి అద్వితీయ రూపమును దాల్చిన నేను నిష్కల్మశుడను. స్వామి నాకార్యమేమని ఆజ్ఞాపించుటకు నీవే అర్హుడవు.

ఉవాచేత్థాం జాంబవంతం బ్రహ్మా కాలోచితం వచః।
త్వజ్జన్మనా సుఖమభూల్లోకానాం వచ్మి కారణమ్ ॥ 11

ఈవిధముగ పలకరించబడిన బ్రహ్ముడు కాలోచితమైన మాటలను పలికెను. జాంబవంతునికి నీ పుట్టుకచే లోకము లకు సుఖము కలుగును. దానికి కారణమును చెప్పెదను.

లంకా యాం రావణోనామ మద్దత్తవరదర్పిత ।
తేనే దం దుఃఖితం సర్వభువన సచరాచరమ్ ॥ 12

నాచే వరమివ్వబడిన రావణుడనువాడు లంకయందు దర్పములో మెరుస్తున్నాడు. అతని కారణముగా సకల చరాచర వస్తువులలో గూడి అన్ని లోకములు దుఃఖించుచున్నవి.

మనుష్యేణ మృతిస్తస్య కల్పితా పూర్వమేవ హి ।
త్రేతాయాం తద్వధర్థం శ్రీరామనామ జనిష్యతి ॥ 13

మానవుడి మృత్యువు అతనికన్న ముందే నిశ్చయింపబడి యుండును. అనగా జనన - మరణములు పూర్వ నిర్ణితములు త్రేతాయుగమున రావణుని వధించుటకనియే విష్ణువు శ్రీరామ యను పేరున జనించును.

సహాయార్థం తస్య జాతస్త్వమ్ భల్లూక స్వరూపతః ।
మహాబలం యుతస్త్వం చిరాయుస్మాన్ భవిష్యసి ॥ 14

అతని సహాయార్థం అనగా లోకశోక నివారణకై భల్లూక వేషధారిగా నీవు జనించియున్నావు. మహాబలశాలియైన నీవు చిరాయువుగా వుండెదవు.

హేమకూటార్ద్యామ్యదిశి వర్తతే దివ్యకాననమ్ ।
తద్గత్వా శ్రీవిరూపాక్ష ధ్యానం కురు మహామతి ॥ 15

హేమకూట పర్వత దక్షిణమున దివ్యమైన కాననము గలదు. మహామతీ! నీవు అక్కడికి వెళ్లి శ్రీవిరూపాక్షుని ధ్యానించుము.

తేన తే సిద్ధయస్సర్వాస్సమేష్యంతి గిరీశతః ।
పిత్యవాక్యం సమాకర్ణ్య జాంబవాన్ ప్రయయౌ ముదా ॥ 16

దానిచే అన్ని సిద్ధులు గిరీశుని దయచే సిద్ధించును. పిత్ర వాక్యమును విన్న జాంబవంతుడు సంతోషముగా వెడలెను.

దదర్శ పురతో దివ్యం క్షేత్రరాజం మనోహరం ।
సాలతాల సమాకీర్ణం జంబూకుంజ విరాజితం ॥ 7

దివ్యము మనోహరము అయిన క్షేత్రరాజమును ఎదురుగా చూచెను. సాల, తాటి, నేరేడు వృక్షములు, లతాకుంజములు ఆ క్షేత్రమున విరాజిల్లు చుండెను.

మందారైః పారిజాతైశ్చ బిల్వైః రాష్ట్రక వైరపి ।
వ్యాప్తం క్రూరమృగైః ర్త్యక్తం నాదభాసుర విస్తృతం ॥ 8

మందార, పారిజాత బిల్వ, అష్ట (ఉసిరిక) మొదలగు వృక్ష సమూహములచే వ్యాప్తమై యుండి, క్రూరమృగములచే నిండి, గాలివీచి నపుడంతా, వెదురు వృక్షముచే వచ్చు ఇంపైన వేణునాదము శోభాయమానముగా నుండెను.

సర్వర్తుర్గుణం సంపూర్ణం సర్వానందకరం వనమ్ ।
తత్ర జంబూ నికుంజేషు కృతవాసో జితేంద్రియః ॥ 9

అన్ని ఋతు గుణములతో సంపూర్ణముగా సర్వానంద దాయకమైయున్న ఆ వనమున జితేంద్రియుడైన ఋక్షుడు నేరేడు వృక్ష సమూహమధ్య నివసించెను.

మౌనీ జంబూ ఫలాహార స్తపః కుర్వన్నహర్నిశమ్ ।
అనుజ్ఞ యాథ చండస్య గణపం వీర సంజ్ఞకమ్ ॥ 20

జంబూ ఫలములను ఆహారముగా స్వీకరించుచూ మౌనిగా నుండి రాత్రింబగళ్ళు తపము చేయుచుండెను. పిదప చండున ఆజ్ఞవలె "వీర" యను పేరుగల గణపతిని,

(చండ - శివుని పరిషదలందు ఒకడు, ఇతనికి చండి, చండికేశ్వర, చండేశ, చండఘంట మొదలగు పేర్లు గలవు.)

భద్రాం హైమవతీం కాళీం విరూపాక్షం దయానిధిం ।
సమభ్యర్చ్య తదా దేవం ప్రదక్షిణమథాకరోత్ ॥ 21

సర్వమంగళమైన హైమవతిని, కాళిని, దయానిధియైన విరూపాక్షుని అర్చించి, దేవదేవ విరూపాక్షుని ప్రదక్షిణం చేసెను.

సర్వేంద్రియాణి సంయమ్య నివేశ్యమన ఆత్మని ।
భావయన్పరమాత్మానం హేమకూటాధివాసినం ॥ 22

అన్ని ఇంద్రియములను సంయమమునందుంచి మనస్సును ఆత్మనియందు విలీనము చేసి, హేమకూటాధివాసిని పరమాత్మునిగా భావించి

నిత్యం ప్రదక్షిణాంచక్రే క్షేత్రం తత్పంచ యోజనం ।
అదృష్ట పూర్వం కేనాపి క్షేత్రం తపసి లిప్సతా ॥ 23

పంచయోజన విస్తారమగు ఆ క్షేత్రమును నిత్యమూ ప్రదక్షిణ చేయుచుండెను. ఆ క్షేత్రమున పూర్వము తపనాచరించిన వారెవరూ ఇలా చేసింది లేదు.

ఋక్షరాజె తపస్యై వర్షాణాయయుతం గతం ।
దృష్ట్వా తాం తపసోవృత్తిం తస్య జాంబవతో ద్విజాః ॥ 24

ఋక్షరాజు ఇలా తపము చేయుచుండగనే పదివేల సంవత్సరములు గడిచినవి. ద్విజశ్రేష్ఠులారా! జాంబవంతుని అవిధమగు అద్భుత తపశ్చర్యను గాంచి,

శంభ్యోర్వచన మాకర్ణ్య జాంబవాన్ పునరబ్రవీత్ ।

జాంబవాన్ ఉవాచ -

యదితుష్టోసి దేవ త్వం కల్పాయుర్దేహిమే శివ ॥ 38

శంకరుని మాటలను విన్న జాంబవంతుడు మరల చెప్పెను. ఒకవేళ నీవు నా యందు ప్రసన్నుడవై యున్నచో దేవా! శివా! నాకు ఒక కల్పాంతము వరకు ఆయుష్యమును కరుణించుము.

(కల్పము. బ్రహ్మని ఒక పగలు.

1000 యుగములు 432 మిలియన్ సంవత్సరములు

మానుష లెక్కమున ప్రపంచమును కొలుచు సమయ కాలము)

బలం తేజః క్షమాం ధైర్యం గాంభీర్యమతి సాహసం ।
సర్వత్ర జయశీలత్వం దేహిమే పరమేశ్వర ॥ 39

బలము, తేజము, క్షమా, ధైర్యము, గాంభీర్యము, సాహసము, అన్ని యెడల జయశీలతను పరమేశ్వర నాకు కరుణింపుము.

జాంబవద్వచనం శృత్వా ప్రోవచ పరమేశ్వరః ।

శ్రీవిరూపాక్ష ఉవాచ -

కృతే దేవహితార్థాయ విష్ణుర్వామన రూపభృత్ ॥ 40

జాంబవంతుని మాటలకు పరమేశ్వరుడు చెప్పెను. దేవతల హితమునకై కృతయుగమున విష్ణువు వామన రూపమును ధరించును.

త్రివిక్రమవ తారేణ బలిం నిర్బంధయత్య సౌ ।
త్రిభిః పదైర్జగత్సర్వ మాక్రమిష్యతి తేజసా ॥ 41

త్రివిక్రమావతారముని దాల్చి బలిచక్రవర్తిని నిర్బంధిం చుటయే గాక, మూడు అడుగులతో విశ్వమంతటిని తన తేజో బలముచే ఆక్రమించును.

తస్య ప్రదక్షిణం కర్తుం యత్నం కురు మహామతే ।
తేన తేకీర్తిరమలా లోకే ఖ్యాతిం గమిష్యతి ॥ 42

అతనికి ప్రదక్షిణ చేయు ప్రయత్నమును మహామతియైన నీవు చేయుము. అందుచే పరిశుద్ధమైన నీ కీర్తి లోక ప్రసిద్ధ మగును.

బలం తే విష్ణుకృపయా వర్ధతే భువి విస్తృతం ।
త్రేతాయం కోసలేంద్రస్య రామస్యాకర్మణః ॥ 43

త్రేతాయుగమున కోసలేంద్రుడైన రామునికి సహకరించు కార్యము చేయు కారణమున విష్ణు కృపచే నీ బలము వర్ధించును. విస్తారమగు భువియందు నీ కీర్తి వ్యాపించును.

దశగ్రీవవధో ద్యోగే సాహాయ్యం చ కరిష్యసి ।
తేన చక్రభృతాభూయ సంప్రాప్తి ద్వాపరే యుగే ॥ 44

దశకంఠుడైన రావణ వధా కార్యమున సహాయము చేసెదవు. మరల ద్వాపర యుగమున అతనిచే (విష్ణువుచే) చక్రమును పట్టించెదవు.

తత్రో భవసి యుద్ధేత్వం మణిహేతో శ్శివంకర ।
త్వం కతౌ సుమహాకాయో భగవద్భక్తి మావయోః ॥ 45

మంగళకరుడా! మణి కారణముగా (శ్యమంతకమణి) యుద్ధమునందు రక్షింపబడెదవు. నీవు కలియుగమున మహాకాయుడవై వారిద్దరి యందు అనగా బ్రహ్మ మరియు విష్ణువునందు భగవద్భక్తి గల

ఖ్యాతిం గమిష్యతి భవాన్ యావదాచంద్రతారకం ।
విరూపాక్షశ్చరృత్వా జాంబవాన్వక్యమబ్రవీత్ ॥ 46

నీవు చంద్రతారకలున్నంత వరకు ప్రఖ్యాతుడుగా నుండెదవు. విరూపాక్షుని అనుగ్రహపు మాటలను విన్న జాంబవతుడు మరల ఇలా పలికెను.

బహుకాల మిహాదాస్యం కృత్వా సిద్ధిం గతోర్వ్యయం ।
తస్మాన్మదాఖ్యయా క్షేత్రం భూ తత్త్వత్కృపయా విభో ॥ 47

నేను చాలకాలము నీ సేవను చేసి సిద్దిని పొందిన వాడైతిని. నీ కృపచే విభో! ఈ క్షేత్రము నా పేరున ప్రసిద్దిగాంచని.

మద్భక్తి మచలాం దేహి యావజ్జన్మ మహాప్రభో ।
ఇత్యుక్తస్సశివః ప్రాహ జాంబవంతం మహాబలమ్ ॥ 48

మహాప్రభో! జన్మయున్నంత వరకు నీ యందలి నా భక్తిని నిశ్చల గొలపుము. ఇలా అని చెప్పగ, శివుడు మహా బలిష్ఠుడైన జాంబవంతునికి ఇలా తెలిపెను.

శ్రీ శివ ఉవాచ - శ్రీ శివుడు పలికెను.

మత్తస్సర్వ వరాన్ లబ్ధ్వా త్వదభీష్టార్థదాయకాన్ ।
సుఖం తిష్టమహాప్రాజ్ఞ సర్వబాధా వివర్జితః ॥ 49

నీ మనోవాంచలన్నిటిని వరముగా నాచే పొందియున్నావు. అన్ని బాధవివర్జితుడై సుఖముగా నుండుము హే మహాప్రాజ్ఞ.

ఈ తీర్థమున స్నానము చేయుచున్న దుర్వృతులైన మీరు తీర్థ రాజమునే నిందించుచున్నారు. ఇక్కడ మౌనముగా నుండండి లేనిచో వేరే ఎక్కడకైన వెళ్లండి.

ఇతి తాసాం వచఃశ్రుత్వామర్షితా నాగకన్యకాః ।
దదురప్సరసాం శాపం కపయో భవతే తితాః ॥ 97

అని అన్న వారి మాటలను విన్న నాగకన్నియలు. ఓర్పును కోల్పోయి, అప్సరలకు మీరు మర్కటములు కాండి అని శపించిరి.

శాపవాక్యం సమాకర్ణ్య నాగకన్యా సమీరితం ।
పునరప్సరసః శాపం దదుస్తాసామమర్షితా ॥ 98

నాగ కన్నియల శాపమును విన్న అప్సరలు కుపితులై వారికి తిరుగు శాపమునిచ్చిరి.

సదావక్రాచరా యాయం సర్వప్రాణి విహింసకాః ।
స్వపుత్ర భక్షకాః ప్రాయో నష్టవంశాభవిష్యథ ॥ 99

సర్వద వక్రముగా చలించు మీరు ప్రాణులన్నిటిని హింసించెదరు. మీ సంతతిని మీరే భక్షిస్తూ ప్రాయహః మీ వంశమును మీరే నష్టపరచు చున్నారు.

ఇత్థం పరస్పరం శప్తాః ప్రయయుర్దేవకన్యకాః ।
చక్రతీర్థం సమాసాద్య సమారాధ్య జగత్పతిం ॥ 100

ఇలా పరస్పరులు శపించుకొని, దేవకన్నికలు అచట నుండి చక్రతీర్థమునకు వెడలి జగత్పతిని ఆరాధించిరి.

తోషయామీ సురీశానం భక్తిభావసమన్వితాః ।
ప్రసన్నమీశ్వరం నత్వా వవ్రిరేప్సరసో వరాన్ ॥ 101

ఈశ్వరుని భక్తిభావముతో అర్చించి సంతసింపచేసిరి ఆ అప్సరలు. ప్రసన్నుడైన శంకరుని వారు వరములను వేడిరి.

శాపేన నాగకన్యానాం కపిరూపేణ కర్శితాః ।
పాహ్యస్మాన్కృపాయా దేవ పూర్వరూపం దిశాధునా ॥ 102

నాగకన్నియల శాపముచే కపిరూపముతో బాధపడుచున్న వారు "స్వామి కృపతో పూర్వరూపమును ప్రసాదించి మనలను కాపాడుము".

ఇతి దీన వచఃశ్రుత్వా తాసా మీశ స్తదాబ్రవీత్ ।
త్రేతాయుగే దాశరథోర్జనిష్యత్య సురాంతకః ॥ 103

వారి దీన వచనములను విన్న ఈశ్వరుడు ఇలా తెలిపెను. త్రేతాయుగమున అసురాంతకుడైన దాశరథి జనించును.

సహాయ్యార్థం తస్యదేవాః సర్వేవానరజన్మని ।
యుష్మద్గర్భే జనిష్యంతి తదాముక్తా భవిష్యథ ॥ 104

అతని సహాయార్థము దేవతలందరూ కపి జన్మన మీ గర్భములచే జనించెదరు. అపుడు మీరు ఈ శాపముచే విముక్తి నొందెదరు.

ఇత్యుక్తాః శంకరేణాథ కాలవీక్షణ తత్పరాః ।
చక్రిరే స్సరోస్సోవాసం కిష్కిందాయాం శివార్చకాః ॥ 105

ఇలా అని శంకరుడు చెప్పగా వారు కాలమును నిరీక్షిస్తూ యుండిరి. శివుని అర్చించుచూ కిష్కింద యందలి ఒక సరోవర సనిహము నివసించసాగిరి.

ఋషయః ఊచుః – ఋషులు ప్రశ్నించిరి.

కిమకుర్వన్మహానాగస్తద్వాదాద సవిస్తరం ।

క్షేత్రపాల ఉవాచ –

నాగానాం దుస్తరం ఘోరం తపో దృష్ట్వా మహేశ్వర ॥ 106

ఆపైన ఆ నాగులు ఏమి చేసినవి అనుదానిని సవిస్తారముగా తెలుపుము. క్షేత్రపాలుడు చెప్పెను. ఆ నాగుల ఘోర తపమును చూసి

అవిరాసీద్ధరస్తేపాం పురతః కరుణాకరః ।
పార్వత్యా సహిత శ్రీమాన్వృషభోపరి సంస్థితః ॥ 107

కరుణాకరుడైన హరుడు పార్వతీ సమేతముగా వృషభా రూడుడై వారి ఎదురు అవతరించెను.

జటామండల మధ్యస్థ గంగేందు కృతభూషణః ।
తానబ్రవీన్మహానాగాం స్తపసా నిశ్చలాన్ శివ ॥ 108

జటామండల మధ్యన గంగను, చంద్రుని అలంకరించు కొని నిశ్చల తపమునందున్న అనాగలను గూర్చి ఈశ్వరుడు ఇలా పలికెను.

భోభో నాగాః ప్రసన్నోస్మి తపసా నిశ్చలేనవః ।
దాస్యామి దుర్లభం లోకేవృణుధ్వం వరముత్తమం ॥ 109

ఓ! నాగులారా మీ నిశ్చల తపముచే నేను ప్రసన్నుడైతిని లోకమున దుర్లభమైనదానిని ఇచ్చెదను. ఉత్తమ మగు వరమును కోరుడు.

ఇతి దివ్య వచఃశ్రుత్వా విరూపాక్షస్య పన్నగాః ।
తపసో విరతా దృష్ట్వా పురస్థం పరమేశ్వరం ॥ 110

అరవై ఒకటవ అధ్యాయము

మాల్యవద్గిరి మహిమా

సూత ఉవాచ – సూతుడు తెలిపెను

సప్తర్షియ శ్శుభాః క్షేత్రపాల యుక్తా మహీధరం ।
మాల్యవంతం సమాసాద్య దృష్ట్వా తత్రత్య వైభవం ॥ 1

శుద్ధులైన సప్తర్షులు క్షేత్రపాలుని జతగూడి పర్వతమైన మాల్యవంతమును సమీపించి, అచట గల వైభవము చూసి

ఆశ్చర్యేణ యుతాః క్షేత్రపాలం ప్రప్రచ్చు రాదరాత్ ।

ఋషయ ఊచుః –

క్షేత్రపాల మహాప్రాజ్ఞా రాజతేయం మహాగిరిః ॥ 2

ఆశ్చర్య చకితులై మునులు ఆదరముతో క్షేత్రపాలుని అడిగిరి మహాప్రాజ్ఞుడైన క్షేత్రపాలుడా ఈ మహాన్ గిరి చక్కగా రాజిల్లు చున్నది.

భక్తిర్హిదర్శనాదస్య జాయతేస్మాసుసాత్వికీ ।
కిం నామాస్య కథాం బ్రూహి గిరిశ్చిత్తా పహారిణీం ॥ 3

ఈ సాత్విక పర్వత దర్శన మాత్రమున మనకు భక్తి కలుగుచున్నది. దీని పేరేమి? చిత్తాపహారకమైన ఈ పర్వత కథను తెలుపుము.

క్షేత్రపాల ఉవాచ –

శ్రీవిరూపాక్ష పాదాబ్జం స్మృత్వా వక్ష్యామి సాంప్రతం ।
మాల్యవద్గిరీ మహత్మ్యం సుఖదం శృణుతాదరాత్ ॥ 4

క్షేత్రపాలుడు తెలిపెను, శ్రీవిరూపాక్షుని పాదకమలములను స్మరించి ఇపుడే చెప్పెదను. సుఖదాయకమైన మాల్యవంతగిరి మహిమను ఆదరమున వినుడు.

మాలాకారీ పురా కశ్చిన్మాల్యవానితి కేరళే ।
జయసింహ మహీపాల పురేవాసం చకారం సః ॥ 5

పూర్వము మాల్యవాన యను పేరుగల పూలవాడు కేరళ దేశమున యుండెను. అతడు రాజు జయసింహుని నగరమున నివసించుచుండెను.

నిత్యం పార్థివ పూజార్థం కృత్వా కుసుమ మాలికాః ।
సంతోషార్థం మహీభర్తు ర్ధిశతిస్మ సుఖాశయః ॥ 6

నిత్యమూ రాజు పూజకోసం పూలమాలలను కట్టి రాజుని సంతసింప సుఖాశయము కోరి ఇచ్చుచుండెను.

ఇత్థం బహుతిథే కాలేగతే పార్థివ సత్తమః ।
ఏ కదా సుమమాలాయాం బాలమేకం నిరీక్ష్యసః ॥ 7

ఇలా ఆ పూలవాడు ఇస్తూ చాలాకాలము గతించెను. ఒకసారి ఆ రాజుకు పూలమాల యందు కేశమొకటి అగుపించెను.

రుషా పరిచరా నూచే ప్రయాదోయం విభాతి వః ।
పూజాకుసుమ మాలాయాం కేశం పశ్యత దుర్భగాః ॥ 8

కోపముతో సేవకులకు చెప్పెను. మీ నుండియే ఈ ప్రమాదము జరిగినది అని అనిపించును. దౌర్భాగ్యులారా పూజా పుష్పముల యందు కేశము కలదు చూసితిరా?

ఇతి రాజ్ఞో వచశ్శ్రుత్వా భీతాస్తే పరిచారికాః ।
రాజానం ప్రణిపత్యో చుర్యుక్త్యా మధురవాదినః ॥ 9

అనురాజ మాటలను విన్న సేవకలు భయపడి మధురముగా పలుకలగల వారు రాజునికి నమస్కరించి ఉపాయముతో ఇలా పలికిరి.

నజానామో నయం రాజన్ మాల్యవత్కృత సాహసం ।
నిర్మాల్య మివనోభాతి యోషిత్కేశ మిదం ప్రభో ॥ 10

మాకేమి తెలియదు. ఇది మాల్యవంతునిచే జరిగిన సాహసము. మాకు ఈ పూలమాల నిర్మాల్య పూలనే తోచును. స్వామి! కేశము పూలతో చుట్టబడినది.

ఇతి తద్వచసా రుష్టో మాల్యవంతం నృపస్తదా ।
భటైరానీయ సంతర్జ్య జగాద పరుషాక్షరం ॥ 11

భటుల మాటలచే కుపితుడైన రాజు చారుల ద్వారా మాల్యవంతుని పిలిపించి, భయపెట్టి కఠినముగా

కివరేవిసరీతా బుద్ధిరద్య దురాశయ ।
యోషిన్నిర్మాల్యమానీయ పూజార్థమదిశః ఖిల ॥ 12

ఏరా! దురాశయుడా! నీ బుద్ధి విచలితమైనదా? దుష్టుడా! కేశము గల నిర్మాల్యమును తెచ్చి పూజచేయ నిచ్చితివా?

దోషి త్వం గచ్ఛ కుత్రాదేశే మాతిష్ఠ మామకే ।
ఇతి వాదిని రాజేంద్రే మాల్యావానబ్రవీర్భయా ॥ 13

నీవు దోషివి, నాదేశము నుండకు ఎక్కడికైనను వెళ్లుము. ఇలా రాజు పలుకగా మాల్యవానుడు భయభీతుడై.

అహమప్యనుకంపయాత్రనిత్యం త్వయి సదార్పితః ।
ప్రసన్నః ఇత్థం లబ్ధవరో ధీమాన్ సత్యవ్రత పరాయణః ॥ 38

నీపైని అనుకంపముచే ఈ గిరి శిఖరమున సదా వంధ్యుడనై ప్రసన్నముగా నివసించెదను. ఈ విధముగా సత్యవ్రత పరాయణుడు. ధీమంతుడూ అయిన మాల్యవంతుడు ఉత్తమమైన వరమును పొందెను.

నిత్యం స్వనామ్నే విఖ్యాతే స్థిత్వాస్మిన్భూధరోత్తమే ।
శ్రీశంకరార్చనిరతో బభూవానంద నిర్భరః ॥ 39

తన నామముతో గల ఉత్తమమైన పర్వతమున, శాశ్వతముగా శ్రీశంకరుని అర్చన యందు ఆనందముగా నిరతుడై యుండెను.

త్రేతాయుగే దాశరథిర్లక్ష్మణేన సమన్వితః ।
సీతయా సహ తాతాజ్ఞావశదాగత్య కాననం ॥ 40

త్రేతాయుగమున దశరథ పుత్ర శ్రీరాముడు లక్ష్మణ, సీతా సమేతుడై తండ్రియాజ్ఞకు కట్టుబడి అడవికి వచ్చి,

పంచవట్యామువాసాథ రావణో రాక్షసేశ్వరః ।
మాయయా వంచమిత్వాతం చోరయామాస మైథిలీం ॥ 41

పంచవటిని నివసించెను. అటుపైన రాక్షస రాజైన రావణుడు మాయతో అతనిని వచించి మైథిలిని అపహరించి తీసుకెళ్లెను.

సీతామదృష్ట్వా శోకార్తః కోసలేంద్రో వనాద్వనం ।
మార్గమాణో జగా మా సౌ కిష్కిందా నగరాంతికం ॥ 42

సీతను కానక కోసలేంద్రుడైన రామచంద్రుడు దుఃఖార్తుడై వనవనము తిరుగుచూ కిష్కిందానగర సమీపమునకు వచ్చెను,

హనుమద్వచనాత్సఖ్యం సుగ్రీవేణ చకారసః ।
వాలి సుగ్రీవయోః సంఖ్యే వాలినం సుదురాసదం ॥ 43

శ్రీరాముడు హనుమంతును మాటలవలె సుగ్రీవునితో స్నేహము చేసెను. వాలీ సుగ్రీవుల మధ్యన యుద్ధము జరిగెను ఓడించలేని వాలిని.

శరణై కేన హత్వాతం సుగ్రీవం రాజ్యనాయకం ।
కృత్వాత్ర భూధరే రామో వర్షాకాల మనీనయత్ ॥ 44

ఒకే బాణముచే చంపి, సుగ్రీవుని ఆ రాజ్యమునకు నాయకుని చేసి, ఆ భూభాగమున రాముడు వర్షాకాలమును గడిపెను.

ఏ కదా లక్ష్మణం ప్రాహ సీతా నిరహ విప్లవః ।
శృణు లక్ష్మణ మద్వాక్యం మమానుజ హితం తవ ॥ 45

ఒకసారి సీతావిరహముచే శోకించు రాముడు లక్ష్మణుని గూర్చి ఇలా పలికెను. లక్ష్మణా నీవు నా సోదరుడవు నీ మేలుకై ఈ నా మాటలను వినుము.

మహితే స్నేహమధికం పశ్యన్నపి కరోమికిం ।
నిరుపాయాదిదం వచ్మి సీతావిరహ కాతరః ॥ 46

నీకు నాయందు అధిక ప్రేమగలదని తెలిసియూ, సీతా విరహ కాతురడైన నేను వేరే ఉపాయము గానక ఈ మాటలను చెప్పుచున్నాను.

మదర్థం త్వం మహారణ్యేకుతో దుఃఖ మవాప్స్యసి ।
గచ్ఛాయోధ్యాపురం తాత సర్వసంపన్సమృద్ధిమత్ ॥ 47

నాకై నీవెందుకు ఈ అడవియందు దుఃఖమును అనుభ వించెదవు. సకల సంపదలచే నిండియున్న అయోధ్యకు వెళ్లుము.

సుఖీభూయాః చిరంరాజే భరతాదిభిరన్వితః ।
తత్రాపి స్మర మాం నిత్యం తవ ప్రేమాస్పదం సదా ॥ 48

భరతాదుల గూడి సుఖముగా నుండుము. అక్కడను నన్ను సదా స్మరించుచూనుండుము. నేను నీ ప్రేమకు పాత్రుడను.

సీతా విరహ దావాగ్ని ర్మాం దహత్యతి దారుణం ।
న సహే య మసూన్యక్ష్యా మ్యద్య ప్రాయోప వేశతః ॥ 49

సీతావిరహాగ్ని నన్ను చాలా దారుణముగా దహించు చున్నది. సహింపనసాధ్యముగా నున్నది. ప్రాయోపవేశము చేసి నేనిప్పుడే ప్రాణములను త్యజించెదను.

అయోధ్యాం పునరాగత్య న పశ్యామిజనాన హం ।
ఇత్యుక్త్వా శ్రుముఖం దీనం పశ్యంతం లక్షణం కదా ॥ 50

అయోధ్యకు తిరిగి వచ్చి ఆ జనులను నేను చూడలేను, ఇలాగని పలికి కన్నీళ్లతో లక్ష్మణుని దైన్యభావమున చూస్తూ

గుహామా విశదార్తః స రామస్తూష్ణీ మమథో ముఖః ।
లక్ష్మణ స్తద్వచః శ్రుత్వా వజ్రాహతివ ద్రుమః ॥ 51

దీనుడై రాముడు అవనతముఖుడై గుహను ప్రవేశించెను. ఆ మాటలను విన్న లక్ష్మణుడు పిడుగు పడిన వృక్షము వలె

పపాత మూర్ఛితో భూమౌ పునరుత్థాయ దుఃఖితః ।
చింతయామాస గుహద్వార మహామతిః ॥ 52

పలుకుచూ లక్ష్మణుడు కన్నీళ్లు గార్చుచు మౌనముగా వుండి పోయెను. దానిని విన్నమాల్యవంతుడు శుభలక్షణముగల లక్ష్మణుని గూర్చి ఇలా పలికెను.

మాల్యవాన్ ఉవాచ – మాల్యవానుడు తెలిపెను.

శృణూ లక్ష్మణమద్వాక్యం సర్వేశ్వర మనామయం ।
విరూపాక్ష్యం సముద్దిశ్య తపః కురు మహామతే ॥ 66

లక్ష్మణుడా! నా మాటలను వినుము. సర్వేశ్వరుడూ, అనామయుడూ అయిన విరూపాక్షుని గూర్చి మహామతివైన నీవు తపమునాచరించుము.

ఇత్త్యుక్తోపదిదేశాస్మై విరూపాక్ష మహామనుం ।
తత్రైవ లక్ష్మణ స్త్రీవ్రం తపశ్చక్రేథ శంకరం ॥ 67

ఇలా అని పలికి అతనికి ఉదారుడూ ఉదాత్తుడైన విరూపాక్ష మంత్రమును ఉపదేశించెను. లక్ష్మణుడు అచటనే నిలిచి శంకరుని గూర్చి తీవ్రముగా తపము చేయసాగెను

తతోరామం సమాసాద్య మాల్యనాన్వీక్ష్య దుఃఖితం ।
గుహవాసం మహా చింతాసింధుమగ్న విమోచత ॥ 68

ఆపైన మాల్య వంతుడు శ్రీరాముని సమీపమునకు ఏతెంచి గుహవాసియై, మహా చింతాసాగరమున మునిగియున్న అతని దుఃఖమును విమోచన చేసెను.

రామ రామ మహాబాహో జగదార్తి నివారక ।
త్వం దుఃఖిత ఇతీదం మే చిత్రం భాతి సురార్చిత ॥ 69

రామ, మహావీరుడా, జగతి దుఃఖమును నివారణ చేయువాడా! సురులచే పూజింపబడు నీవు దుఃఖితుడై యున్నావు, అను విషయమే నాకు విచిత్రముగా యున్నది.

మా శోకం కురు కల్యాణ మనః స్థైర్యంవహ ప్రభో ।

రామ ఉవాచ –

కిం కరోమి మునే సీతాం వినాలంజీవితేన మే ॥ 70

మంగళ స్వరూపుడా! దుఃఖింపకు ప్రభో ధైర్యమును తెచ్చుకో అనగా, రాముడు ఇలా పలికెను. ఓ మునివరా! ఏమి చేయను సీతా వినా నా జీవితమే లేదు.

న సహే విరహం తస్యాః క్వవామసుఖం భవేత్ ।
న గచ్ఛేయమతో రాజ్యం బంధుదర్శనతోష్యలం ॥ 71

ఆమె విరహమును సహించలేను. ఆమె లేని నాకు సుఖమైననూ ఎక్కడిది? రాజ్యమునకు వెళ్లలేను, బంధు దర్శనము చేయలేను.

గుహాయా మేవ తిష్ఠామి కృత్వా ప్రాయోపవేశనం ।
ఏవ వదంతం శ్రీరామం సంమాన్య మునిరబ్రవీత్ ॥ 72

గుహయందే ప్రాయోపవేశము చేసెదను అని పలుకు శ్రీరాముని సన్మాన్యుడైన ఆ ముని ఇలా పలికెను.

రామ రామ మహాబాహెూ జానే త్వాం పరమేశ్వరం ।
మాయాజాల విర్ముక్తం సచ్చిదానంద విగ్రహం ॥ 73

రామ రామ మహాబాహెూ! నిన్ను పరమేశ్వరుడని, మాయాజాల విముక్తుడవని, సచ్చిదానంద స్వరూపుడవని తెలిసి యున్నాను.

పురాణ పురుషం సాక్షాన్నారాయణమనామయం ।
నిత్యానపాయినీ శక్తిస్తవోర్వతనయా మతా ॥ 74

పురాణ పురుషుడవు, అనామయుడైన సాక్షాత్ శ్రీమన్నారాయణుడవు, నిత్యయూ, పాపరహితయూ, నీ శక్తి స్వరూపిణయూ, భూమి కన్యయూ అయినది ఆమె.

యువాం ప్రధానపురుషో జగద్ధేతూ జగన్మయా ।
భూభార హరణార్థాయ కుర్వాథేన్య విడంబనాం ॥ 75

మీరిద్దరు జగద్వ్యాపకులూ జగతికి కారణకర్తులు. భూభార నివారణార్థమై వచ్చియున్నారు. నరులవలె విడంబనం చేయు చున్నారు లేక ఈ లీలాద్వార నరులను విడంబన చేయు చున్నారని అనుకోనా?

తథాపి లౌకికాచార మనుసృత్య వదామ్యహం ।
విరూపాక్షం సమారాధ్య తీర్త్వాపత్సింధుమావిలం ॥ 76

అయిననూ లౌకికా ఆచరణను అనుసరించి నేను ఈ మాటలను చెప్పెదను. విరూపాక్షుని ఆరాధించి ఈ ఆపద సముద్రమును దాటుము. దుఃఖింప వలదు.

సీతాం ప్రాప్య సుఖేనైన గంతాసి నిజపత్తనం ।
ఇత్యుక్త్వోపాదిశన్మంత్రం రామాయ చతురక్షరం ॥ 77

సీతను పొంది మఖముగా నీ నిజనగరమునకు వెళ్లెదవు. అని సొంత్వన గొలుపుచూ రామునికి నాల్గక్షరముల శివ మంత్రమును ఉపదేశించెను.

భక్త్యా జజాప తన్మంత్రం పావనం రఘుసత్తమః ।
తేన తుష్టా విరూపాక్షః ప్రత్యక్షోభూదుమాయుతః ॥ 78

పావనుడైన శ్రీరాముడు అమంత్రమును భక్తితో జపింపగా సంతుష్టుడైన విరూపాక్షుడు ఉమాసమేతుడై ప్రత్యక్షమైయ్యెను.

కోటి సూర్యప్రతీకాశం శివం దృష్ట్వా రఘూద్వహం ।
భక్త్యా పులకితాం స్సన్ప్రణనామ సదండవత్ ॥ 79

కోటిసూర్య ప్రకాశముతో వెలుగుచున్న శివునిచూసి శ్రీరఘు వంశజుడు రోమాంచిత విగ్రహుడై భక్తితో దండ ప్రణామము చేసెను.

తదా రామం సమాలింగ్య ముదా ప్రాహ మహేశ్వరః ।
రామ భానామితేసర్వం భావమాశర హరిణః ॥ 80

మహేశ్వరుడ రామచంద్రుని ఆలింగనముచేసి ప్రేమతో ఇలా చెప్పెను. హేరామ! నీ భావమును భరింపరాని నీ తాపమును తెలిసియున్నాను.

సీతా నిమిత్తమసురాన్వత్యా దశముఖాదికాన్ ।
తయా సహముదాయోధ్యాయం ప్రాప్య రాజ్యమకంటకం ॥ 81

సీతను నిమిత్తముగా చేసుకొని రావణాది రాక్షసులను సంహరించి ఆపైన సీతతో గూడి అయోధ్యను చేరి అకంటకమగు రాజ్యమును పొంది,

భర్తాసి పంక్తిరుద్ర సాహస్రవర్ష పర్యంత మాదరాత్ ।
ఇత్యుక్త్వా రామమీశాన స్తేనసంపూజతో ముదా ॥ 82

స్వామియై, రుద్రని ఒకవేయి సంవత్సరము పర్యంతము అదరముగా అయోధ్యను పరిపాలించెదవు అని పలికెను శ్రీరాముడు ఈశానుడిని ప్రేమతో పూజించెను.

అత్రైవాస్తి ప్రసన్నాఖ్యో భక్తాభీష్ట ప్రదాయకః ।

ఋషయ ఊచుః -

లబ్ధ్వా మాల్యవతో మంత్రం కించకారాధి లక్షణః ॥ 83

ప్రసన్న యను పేరుతో భక్తాభీష్టములను తీర్చుచూ అక్కడే వున్నాడు. ఋషులు అడిగిరి. మాల్యవంతునితో మంత్రోప దేశము పొందిన లక్ష్మణుడు తర్వాత ఏమి చేసెను?

వద విస్తరో విద్వన్ శ్రోతుంకౌతూహలం హి నః ।

క్షేత్రపాల ఉవాచ -

అత్రైవ లక్ష్మణ శ్రీమం తపశ్చక్రేధ శంకరం ॥ 84

విద్వాంసుడా! విస్తారముగా తెలుపుము. మనకు కుతూ హలముగా నున్నది. క్షేత్రపాలుడు చెప్పెను. లక్ష్మణుడు అచటనే నిలిచి ఉగ్రమైన తపమునాచరించెను.

నిత్యం తీర్థోదకస్నాయీ నిరాహారో జితేంద్రియః ।
తపశ్చక్రే విరూపాక్షం సర్వదా హృది భావయన్ ॥ 85

నిత్యము తీర్థోదకమున స్నానమాచరించి నిరాహారియూ జితేంద్రియుడూ అయి సదా హృదయమున విరూపాక్షుని భావించుచూ ఘోర తపమునాచరించెను.

తేన తుష్టో మహాదేవః ప్రత్యక్షోభూత్సుఖప్రదః ।
స్వయం రామో బభూవాథభవానీ జనకాత్మజా ॥ 86

దానితో సంతుష్టుడైన మహాదేవుడు సుఖదాయకముగా ప్రత్యక్షుడైయ్యెను. తనే స్వయముగా శ్రీరాముడు కాగా తల్లి భవాని జానకియైయ్యెను.

స్కందో లక్ష్మణరూపే భూద్భరతో భూద్గణాధిపః ।
వీరభద్రశ్చ శత్రుఘ్నోయోధ్యా సీన్మాల్యవద్గిరిః ॥ 87

స్కందుడు రూపమున లక్ష్మణుడు కాగా, గణపతి భరతు డైయ్యెను. వీరభద్రుడు శత్రుఘ్నుడు కాగా మాల్యవంతగిరి అయోధ్యావలె అయ్యెను.

చండీనాద్యా దండధరాః ప్రమథాః పరిచారికాః ।
సనకాదియుతః శంభుః సింహాసన మధిష్ఠితః ॥ 88

చండీనాద్యులు దండధరులుగా, ప్రమథ గణములు పరిచారకులైయ్యిరి. సనకాదులు రాగా శంభువు సింహాసనమున అధిరోహితుడైయ్యెను.

అవిరాసీద్విరూపాక్షః సర్వసంపత్సమృద్ధిమాన్ ।
సమాధి విరతోభూత్వ దృష్ట్వాతాన్ లక్ష్మణస్తదా ॥ 89

సకల సంపదనుసమృద్ధిగాగల విరూపాక్షుడు లక్ష్మణుని ఎదురుగా అవిర్భూతుడైయ్యెను. సమాధివిరతుడైన లక్ష్మణుడు వారందరిని తన ఎదురుచూసి

విస్మృత్యాత్మాన మున్మత్తన దాసీనః క్షణం విభుః ।
అథాశ్చర్య యుతః స్వాంతే తర్కయామాస లక్ష్మణః ॥ 90

చూసి విభువును తనను తానే మరచి క్షణకాలం ఉన్మత్తుడై ఉదాసీనుడైయ్యెను. ఆశ్చర్యముతో లక్ష్మణుడు అంతర్యమున ప్రసన్నుడైయ్యెను.

ఇయంనూనమయోధ్యాసా రామః సీతా సమన్వితః ।
భ్రాతృభిః సహితః శ్రీమానాసనేహి విరాజతే ॥ 91

ఇది నిశ్చయముగా అయోధ్యాయే, సీతాసమేతుడై రాముడు సోదరులతో గూడి సింహాసనమున అరూఢుడై విరాజిల్లు చున్నాడు.

కిమాశ్చర్య మిదం రామః సీతావిరహకాతురః ।
మాల్యద్గిరి మాసాద్య మామాజ్ఞాప్యా వితద్గుహాః ॥ 92

ఇదేమి యాశ్చర్యము! రాముడు సీతా విరహమున కాతురుడైన మాల్యవంతగిరి యని జ్ఞాపకం చేసుకొని గుహను ప్రవేశించెను.

సదాశివ సముద్దిశ్య తపశ్చక్రే సుదుస్తరం ।
ఏతావత్కాల పర్యంత మావామద్రివరే స్థితౌ ॥ 93

లక్ష్మణుడు శంభువుని గూర్చి దుస్తరమగు తపమును చేసెను. ఇంతకాలము మనమిద్దరము మాల్యవంత పర్వతము పైనే వున్నాము.

స్వప్నోవా మే మనోభ్రాంతిః కథం వేద్మిస్థితిం నిజాం ।
తత్సత్యమే తత్సత్యం వా భ్రాంతోహం శైవ య యా ॥ 94

ఇది స్వప్నమా? మనోభ్రాంతియా? నిజము ఎలా తెలియును? ఇది సత్యమా? లేక అది సత్యమా? లేక నే భ్రాంతుడై యున్నానా? శివ మాయయా?

తపమునకు ముందు లక్ష్మణుడు రాముని స్థితిని తెలిసి యుండెను. కాని ఇపుడు దానికి విభిన్నమైన స్థితిని చూసి లక్ష్మణునికి సంశయమును కలిగెను.

కృతార్థోహమయోధ్యాయాం సింహాసనగతం విభుః ।
సీతయా సహితం రామమపశ్యం భ్రాతృభిర్యుతం ॥ 95

అయోధ్యయందు సింహాసనారూఢుడైన ప్రభువుని చూసి కృతార్థుడనైతిని సీతా సమేతుడై అనుజులతో గూడియున్న శ్రీరాముని చూసితిని.

ఇత్యుక్త్వా దండవద్భూమౌ సాష్టాంగం ప్రణనామసః ।
హృదిస్మరన్విరూపాక్షం భక్త్యా నిశ్చల మానసః ॥ 96

ఇలా చెప్పి లక్ష్మణుడు భూమిపై దండప్రణామములు చేసెను. భక్తితో ఈశ్వరు హృదయమందు స్మరించుచూ నిశ్చల మనస్కుడైయుండెను.

విరూపాక్ష స్తమాశ్వాస్య పరిష్వజ్యభుజై స్తదా ।
హృష్టచిత్తమథా వీక్ష్య ఉవాచ్చం తవ లక్ష్మణః ॥ 97

విరూపాక్షుడు అతడిని లేవనెత్తి కౌగలించుచూ ఆనంద భాష్పములను కార్చుచుండగ ఆ అశ్రుబిందువులు లక్ష్మణునిపై పడెను. కన్నీళ్లు కార్చుచూ లక్ష్మణుని గూర్చి శివుడు ఇలా పలికెను.

భ్రాతృ భక్తిం సమాశ్చార్యముత్తమాం సత్యవిస్మయే ।
తవభక్తి మహావీక్ష్య తుష్టోస్మి తవ లక్ష్మణః ॥ 98

వత్సా! భూలోకమున నియంతటి భ్రాతృ భక్తుని చూడలేదు. నీ అచలమగు భక్తిని చూసి, లక్ష్మణుడా! నిన్ను సంతోష పరుచటకై

సీతా కృత్యార్యయా యుక్తో రామరూపమదారయం ।
అనేన తవసంకల్ప సిద్ధిర్భూయాన్నసంశయః ॥ 99

ఆర్యా! సీతతో యుండునటుల రామరూపమును దాల్చితిని. ఈ నీ సంకల్పము సిద్ధించుటలో ఏ సంశయము లేదు.

మయిరామేభిదా నాస్తి భేదకృన్నరకం వ్రజేత్ ।
సురైః సంప్రార్థితో విష్ణుర్భూభార హరణాయచ ॥ 100

నేను మరియు రాముని యందు ఏ భేదములేదు. అలా భావించిన నరకమును పొందెదరు. దేవతలచే ప్రార్థింప బడి భూభార హరణమునకై విష్ణువు.

దశానన వధార్థాయ దేవానాం హితకామ్యయా ।
అవతారంచకారా సౌ రామరూపేణ మాధవః ॥ 101

దశకంఠుని సంహారమునకై దేవతుల హితమునకై, మాధవుడే రామ రూపమున అవతారమును దాల్చెను.

సీతా నిమిత్త మసురాన్హత్వా దశముఖాదికాన్ ।
యాతాయోధ్యా ముదరామః సీతాలక్ష్మణ సంయుతః ॥ 102

సీత నిమిత్తముగా అసురులైన దశముఖాదులను సంహరించి, ప్రసన్నుడైన రాముడు సీతాలక్ష్మణ సమేతుడై అయోధ్యకు వెడలెను.

అవతారామసారేణ కురుతేనృవిడంబనాం ।
తత్ర మోహం మా భజస్వమాయాయా పరతోస్తి సః ॥ 103

రాముడు నిజముగా రక్షింపగలవాడు. కేవలం నరుల విడంబనార్థము ఈ లీల. మోహమునకు లోబడకు. అతడు మాయనుండి బయటనే యున్నాడు.

క్షేత్రపాల ఉవాచ క్షేత్రపాలుడు తెలిపెను

ఇతి తద్వచనం శ్రుత్వా లక్షణః ప్రాహభక్తితః ।
అత్రావేనైవ రూపేణ స్థిరో భవ సురార్చిత ॥ 104

శంకరుని ఆ మాటలను ఆలకించిన లక్ష్మణుడు భక్తిచే ఇలా పలికెను. దేవతలతో అర్చింపబడు ప్రభూ ఇచట ఇదే రూపమున నివసించును.

రామ రూపిణమీశం త్వాం పూజయామి దివానిశం ।
భ్రాతృ భిః సహితం సీతారూపిణ్యా శివాయాసం ॥ 105

పవిత్రము పాపనాశయు అయిన అచట నీవు స్నాన విధిని ఆచరించుము. వ్యాధుడు అడిగెను. పూజ్యుడా ధర్మవత్సలమైన శబరీ యను ఆమె ఎవరు?

తన్నామ్నా ప్రథితం తీర్థం కథమాపీద్య దాండజ ।

కపోత ఉవాచ -

అసౌ నిషాదయో షాసీ చ్ఛబరీ ధర్మచారిణీ ॥ 57

ఖగలారా! ఆ తీర్థము ఆమె పేరున ఎలా ప్రసిద్ధి నొందెను. కపోతము తెలిపెను. ఈమె నిషాద స్త్రీయై యుండి ధర్మమార్గ మున నడచు చుండెను.

త్రేతాయామత్ర శుశ్రూషమకరోత్సారి క్షాంక్షిణాం ।

సంమార్జయంతి భక్తాసౌ నిత్యమాశ్రమ చత్వరం ॥ 58

త్రేతాయుగమున ఇచట శబరి సాదుసంతుల సేవ చేయు చుండెను. భక్తితో రోజు ఆశ్రమము చిమ్మి శుద్ధిచేయు చుండెను.

మునిభ్యః ప్రదదౌ నీత్వా వన్యవస్తూని యత్నతః ।

స్నేహాబాలకాం స్తత్ర లాలయం తపస్వినాం ॥ 59

అడవి యందలి పండిన వస్తువులను తెచ్చి మునులకు ఇచ్చుచుండెను. మరియు స్నేహముగా వారి పిల్లలను లాలించు చుండెను.

ఇత్థం కతిపయే కాలేగతే తత్రత్య తాపసాః ।

దృష్ట్వా తాం భక్తి సంపన్న మిదమాహుర్దయాన్వితా ॥ 60

ఈ విధముగా చాలాకాలము గడువచుండగా ఆతపస్వులు భక్తి సంపన్నయైన ఈమెను చూసి దయపూర్ణులై ఇలా పలికిరి.

అయే భక్తాసినామే త్వం తవశ్రేయో భవిష్యతి ।

అస్త్రాశమే మహాతోయం వర్తతే తీర్థముత్తమం ॥ 61

అమ్మా! నీవు భక్తురాలివి. నీకు మంగళమగును. ఈ ఆశ్రమ మందు ఉత్తమ తీర్థము గలదు.

స్నాత్వాత్ర మితాహారా రామనామ సదాజప ।

తద్దర్శనం యదా భూయాత్తదా ముక్తా భవిష్యసి ॥ 62

ఆ తీర్థమున స్నానమాచరించి మితఆహారియై సర్వదా రామనామమును జపించుము. ఎపుడు అతని దర్శన మగునో అపుడు నీవు ముక్తిని పొందెదవు.

దశాననాది దైత్యానాం వినాశాయ స లక్ష్మణః ।

సభార్యో రాఘవో భృత్వా వనమాశ్వాస్య తాపసాన్ ॥ 63

దశాననాది రాక్షసులు వినాశముకై లక్ష్మణ, భార్యతో వనమును చేరిన రాముడు తపస్వులకు ఆశ్వాసన నిచ్చి యున్నాడు.

ఇదా నీం చిత్రకూటాద్రావాశ్రమే వసతి ప్రభుః ।

రామణేన హృతాం భార్యాం వచ్ఛిన్వన్దం దకాననే ॥ 64

ప్రభు శ్రీరామచంద్రుడు ఇపుడు చిత్రకూట పర్వతమున ఆశ్రమమును కట్టుకొని వసించుచున్నాడు. రావణునిచే అపహరించబడిన తనభార్యను దండాకావనమున వెదకుచూ,

అగమిష్యతి స్తోత్రైవ తావద్ధ్యాన పరాభవ ।

ఇత్యాదిష్వా తపోవృద్ధైః శబరీ ధర్మచారిణి ॥ 65

నీ స్తుతి ధ్యానముచే శ్రీరాముడు వచ్చును. అందుచే అతని ధ్యానమున లీనమగును. ఇలా తపోవృద్ధులు ధర్మచారిణియై శబరికి ఆదేశించిరి.

నిత్యం తీర్థోదకే స్నాత్వా రామనామ జజాపసా ।

దశానన్న హృతాం భార్యధరామో మహావనే ॥ 66

శబరి నిత్యము తీర్థోదకమున స్నానము చేసి రామ నామమును జపించసాగెను. దశకంఠునిచే సీత అపహరించ బడినపుడు శ్రీరాముడు ఈ మహావనమున,

విచిన్వన్ జానకీమేతదాజగాను తపోవనం ।

ధనుర్బాణధరం శాంతం లక్ష్మణేన సమన్వితం ॥ 67

జానకిని వెదుకుచూ ఈ తపోవనమునకు వచ్చెను. విల్లంబు లను ధరించిన శాంతచిత్తుడైన లక్షణునితో జతగూడి యుండెను.

రామమందీనర శ్యామం దృష్ట్వా నందాశ్రుపూరితా ।

ప్రణమ్య దండనద్భూమౌ స్తుతించక్రే ముదాన్వితా ॥ 68

కలువపూలవలె శ్యామలవర్ణుడైన రాముని చూసి ఆనందా శ్రువులు రాల్చుచూ, దండప్రణామములచే సంతోషంగా స్తుతింప సాగెను.

శబరీ ఉవాచ - శబరి తెలిపెను.

రామరామ నమామ్యద్య తవదింఘ్రి పంకజం ।

సమాశ్రితాఘ హరణం మమతారక మాదిమం ॥ 69

రామ! రామ! నీ దివ్య పాదపద్మములకు నమస్కరించెదను అదిదేవుడు, పాపహారకుడు, నా ఉద్దారకుడు అయిన నిన్ను ఆశ్రయించియున్నాను.

జనామి త్వాం పరాత్మానం జగదానంద కారణం ।

మాయాజాల వినిర్ముక్తం సచ్చిదానంద విగ్రహం ॥ 70

అరవై యారవ అధ్యాయము

ఆమ్రకూటేశ్వర మహిమ.

సూత ఉవాచ – సూతుడు తెలిపెను.

తతః సప్తర్షయః ప్రాజ్ఞాః కిష్కింధాం సముపాగతాః ।
ఆమ్రకూటాహ్వయ క్షేత్రం దదృశుః పుణ్యవర్ధనం ॥ 1

అక్కడి నుండి ప్రాజ్ఞులైన సప్తర్షులు కిష్కిందకు వచ్చి చేరిరి. అచట పుణ్యవర్ధకమైన ఆమ్రకూటమను క్షేత్రమును చూసిరి.

తత్ర పుష్పఫలో పేతాన్సువాసిత దిగంతరాన్ దృష్ట్వా ।
నానా విధాన్వృక్షాన్ సరాంసి వివిధానిచ ॥ 2

అచట దిగంతమువరకు వ్యాపించియున్న ఫలపుష్పముల సువాసన వివిధ వృక్షములను, వివిధమైన సరస్సులను చూసి

సంతుష్ట మనసః సర్వే ప్రపచ్ఛుః క్షేత్రపాలకం ।

ఋషయ ఊచుః

కిమిదం క్షేత్రం అత్యంత రమణీయం సుఖాస్పదం ॥ 3

హర్షచిత్తులైన వారు క్షేత్రపాలుని ప్రశ్నించిరి. అత్యంత రమణీయమూ సుఖాశ్రయము అయిన ఈ క్షేత్రమేదని?

విరాజతే మహాలింగం పారమేశ్వర మవ్యయం ।
అస్య మహత్త్వమతులం వదాస్మాకం దయాకర ॥ 4

అవ్యయుడైన పరమేశ్వరుని మహాలింగము విరాజిల్లు చున్నది. ఓ దయాశాలి! అతులమగు దీని మహిమను మనకు తెలుపుము.

క్షేత్రపాల ఉవాచ – క్షేత్రపాలుడు తెలిపెను.

ఆమ్రకూటస్య మహాత్త్యం సర్వాభీష్ట ప్రదాయకం ।
వక్ష్యామి యుష్మదానంద వృద్ధ్యర్థం మునిపుంగవాః ॥ 5

మునివర్యులా! సర్వాభీష్టములను తీర్చగల ఆమ్రకూట మహిమను అధికమగు ఆనందము కలుగుటకై మీకు తెలిపెదను.

పురా శమనిధిర్నామా కాత్యాయన కులోద్భవః ।
మాతాపితృవిహీనో భూజ్జాత్యంధో చంధు వర్జితః ॥ 6

పూర్వము కాత్యాయన కుల సంజాతుడైన శమనిధి యను జాతాంధుడు మాతాపితృ విహీనుడై బంధు బాంధనలచే వర్జితుడై యుండెను.

భూసురైరుపనీతః సన్మజ్ఞాన చక్షుర్జితేంద్రియః ।
శైవానుష్ఠాన తత్త్వజ్ఞః శివభక్తి పరాయణః ॥ 7

బ్రాహ్మణులచే ఉపనీతుడై, ప్రజ్ఞావంతుడు, జితేంద్రియుడు శైవానుష్ఠాన తత్త్వమును తెలిసినవాడు శివభక్తపరాయణుడూ అయి యుండెను.

సదా పంచాక్షరీ మంత్ర జజాప పరమాదరాత్ ।
వినా లింగార్చనం కించిన్నాశ్నాతి క్షుధితోసి సః ॥ 8

సదా పంచాక్షరీ మంత్రమును ఆదరముతో జపించు చుండెను. ఆకలి గొన్ననూ, లింగార్చన చేయనిదే ఏమియూ స్వీకరించెడి వాడు కాదు.

స్నానార్థమే కదా తుంగామాజగామ నభస్యసౌ ।
ప్రవాహే పతితోజ్ఞానాదగాధ సలిలే క్షరన్ ॥ 9

స్నానార్థము ఒకసారి తుంగా నదికి వచ్చెను. అంధుడై నందున తెలియక రభసముగా ప్రవహించు నదిలోపడి నీటిలో కొట్టుకో పోయెను.

ఉచ్చైరువాచ సంత్రస్తశ్శివే వగతిర్మమ ।
అప్లావ్యమానో వేగేన ప్రవాహేణ మహీయసే ॥ 10

సంత్రస్తుడైన అతడు శివుడే గతియని గట్టిగా అరిచెను. వేగముగా ప్రవహించు ప్రవాహముతో అతడు తేలిపోవుచుండెను.

తతో విదూరే పంపాయా స్తీరమాప విధేర్బలాత్ ।
కూలపాదప మూలాని ధృత్వా ప్రాప సరిత్తటం ॥ 11

ఆవిధముగా సమీపమున నందుగల పంపాక్షేత్రము తటమునకు దైవబలమున వచ్చెను. తీరమున గల వృక్ష వేళ్లను గట్టిగా పట్టుకొని నదీతటము చేరెను.

శ్రాంతస్తదాతటేస్థిత్వా సస్మారశివమవ్యయం ।
శివ శంభో మహేశాన తవ పదాంబుజ ద్వయం ॥ 12

ఆయాసముతో అలసియున్న అతడు తటము నందు నిలిచి అవ్యయుడైన శంభువును స్మరించెను. శివా, శంభువా, ఈశానుడా నీపాద యుగళమును నమ్మియున్నాను.

భవతారమేవాద్య శరణం నాన్యదస్తి మే ।
ఇతి స్మరన్మహారణే సంచచార సుదుఃఖితః ॥ 13

భవతారకుడైన నిన్నే మొర బోయియున్నాను. నాకన్యగతి లేదు అని దుఃఖించుచూ మహారణ్యమును తిరుగు చుండెను.

అరవై ఏడవ అధ్యాయము

రంగనాథ నామక శివప్రాదర్భావము

కిష్కింధా

సూత ఉవాచ - సూతుడు తెలిపెను.

అథతే సప్తమునయః కిష్కింధా నగరాంతికం ।
సంప్రాప్య భక్తియోగేన పప్రచ్ఛుః క్షేత్రనాయకం ॥ 1

అచటి నుండి ఆ సప్తర్షులు కిష్కింధా నగరమును సమీపించి భక్తియోగముతో క్షేత్ర నాయకును ప్రశ్నించిరి.

సమీపే నగరం భాతి కస్యేదం కౌతుకాస్పదం ।
ప్రాకార గోపురస్ఫార పరిఖాభి లంకృతం ॥ 2

సమీపమున నగరమును గలదు. కుతూహలమునకు కారణ మగుచున్నది. గోపురములు, విశాలప్రాకారములు, కందకము లతో అలంకృతమై అలంకృతమై

పురందర పురేణాపి స్పర్థమానం సమృద్ధిమత్ ।
ఆసన్నే సమ్యగాభాతి దేవతాతనం శుభం ॥ 3

సమృద్ధి విషయమున పురందరుని అమరావతితో స్పర్ధించు నటుల అగుపించును. శుభ దేవమందిరముతో చక్కగా శోభించు చున్నది.

ప్రాసాదః కస్యదేవస్య వైజయంతో సమో వరః ।

క్షేత్రపాల ఉవాచ -

సంప్రవక్ష్యామి యుస్మాకం కిష్కింధాఖ్యాముత్తమం ॥ 4

ఈ ప్రాసాదము ఏ దేవునిది? వైజయంతమునకు సమానముగా నున్నది అని ప్రశ్నింపగ క్షేత్రపాలుడు తెలిపెను. ఉత్తమమైన ఈ కిష్కింధా ఉపాఖ్యానమును మీకు తెలిపెదను.

ఏకాగ్రమనసః సర్వే శ్రుణుధ్వం మునిసత్తమాః ।
అహల్యా తనయౌ తీర్థమహిమ్నా కీశరూపిణౌ ॥ 5

మునివరులారా! ఏకాగ్రమనస్సు గలవారై వినుడు. అహల్యా పుత్రులిద్దరు, తీర్థ మహిమచే వానరరూప ధారులై యుండిరి.

వాలి సుగ్రీవ నామానే మాత్రాజ్ఞాస్తౌ మహావనే ।
చరంతే క్షుత్పిపాసాభ్యాం పీడితా గతి బాలకౌ ॥ 6

వాలి, సుగ్రీవ యను పేరుగల వారిద్దరూ తల్లి ఆజ్ఞచే మహావనముందు సంచరించుచుండ ఆకలి దాహముతో బాధ పడుచుండిరి.

నిరీక్ష్య నారదోప్యాహ వానరౌ కరుణాన్వితః ।
యువ యోర్జ్ఞాన దృష్ట్యాహం వేద్మిపుర్వా పరస్థితి ॥ 7

నారదులు ఆ వానరులను గమనించి కరుణ గలిగి, వారితో ఇలా పలికిరి. మీ పూర్వాపరములను జ్ఞానదృష్టితో నేను తెలుసుకున్నాను.

శుక్ర సూర్య సుతౌ తీర్థమహిమ్నా కీశతాం గతౌ ।
తథాపి యువమోరేకముపాయం సుఖదం బ్రువే ॥ 8

ఇంద్రుడు సూర్యుని కుమారులైన మీరు తీర్థమహిమ వలన వానరత్వమును పొందియున్నారు. అయిననూ సుఖదాయకమైన ఉపాయమొకటి మీ ఇద్దరికీ తెలిపెదను.

ఇదా నీం వాసవానితౌ హేమకూటే మహానగే ।
యువయోః సుఖవృర్ధ్యర్థం కురుతస్తప ఉత్తమం ॥ 9

ఇపుడు మీరిద్దరూ హేమకూటమను మహాపర్వతమున నివసించుచూ మీకు సుఖము వృద్ధించుటకు ఉత్తమమైన తపమును చేయుడు.

తద్యువామపి తత్రైవ గత్వా భక్తి సమన్వితౌ ।
శ్రీవిరూపాక్ష ముద్దిశ్య కురుతం తపముత్తమం ॥ 10

మీరిద్దరూ అక్కడికి వెళ్లి భక్తిపూర్వకముగా శ్రీవిరూపాక్షుని గూర్చి ఉత్తమ తపమును ఆచరింపుడు.

శివప్రసాదా ద్యువయోః శ్రేయో భవతి శాశ్వతం ।
ఏవం నారద వాక్యం తే శ్రుత్వా బ్రూతాం కిశోరకౌ ॥ 11

ఈశ్వరుని కృపతో మీ ఇద్దరికి శాశ్వతమగు శ్రేయస్సు కలుగును. నారదుల ఈ మాటలను విన్న ఆ కిశోరులిద్దరు ఇలా పలికిరి.

కథం కర్తవ్య మానాభ్యామీశ్వరార్థం తపః పరం ।
కథమావం మహాదేవో బిభర్తి కరుణాకరః ॥ 12

ఈశ్వరుని గూర్చి మనచే ఉత్తమ తపము ఎలా సాధ్యము? కరుణాకరుడైన మహదేవుడు ఎలా మాపై కరుణచూపి రక్షించును?

త్వమాపయోర్గురు ర్దుఃఖసాగరాత్తారయాశునా ।
ఇతి తద్వచనం శ్రుత్వా నారదః కరుణాన్వితః ॥ 13

మీరపుడే మమ్మల్ని దుఃఖసాగరముచే పారుచేసి యున్నారు మీరే మా గురువులు" వారి మాటలను విని కరుణాన్వితుడైన నారదుడు.

ఉపాదిదేశ సర్వేశ విరూపాక్ష మహామనుం ।
ఉపదిష్టౌ నారదేన క్షేత్రేస్మిన్ పుణ్యకాననే ॥ 14

సర్వేశ్వరుడైన విరూపాక్షుని మహామంత్రమును ఉపదేశించెను. నారదులచే ఉపదేశము నొంది వాలి - సుగ్రీవులు ఆ పుణ్యక్షేత్ర మహాకాననమున

శ్రీవిరూపాక్ష ముద్దిశ్య తపశ్చ కృతాదరాత్ ।
ఉపవాస కృశా దాంతౌ సదా ధ్యానపరాయణౌ ॥ 15

విరూపాక్షుని గూర్చి బహు ఆదరముగా తపము చేసిరి. ఉపవాసము చేస్తూ, అరిషడ్వర్గములను జయించినవారై సర్వదా ధ్యానమగ్నులై యుండెడి వారు.

కేన తుష్టో మహాదేవ ప్రత్యక్షో భూదుమాధవః ।
ఉవాచ సుధాసారైః సేచయన్నివ సూక్తిభిః ॥ 16

దానిచే సంతుష్టుడైన ఉమాధవుడు ప్రత్యక్షుడై అమృతము కురిపించు మధుర వాణితో వారిని పలుకరించెను.

భో! వత్సౌ భువనఖ్యాత వీర్యౌ వానర పార్థివౌ ।
యువా మైశ్వర్య సంపన్నౌ భవతం బలశాలినౌ ॥ 17

ఓ వత్సులారా! మీరిద్దరూ లోకమున కీర్తినొంది వానర రాజులై. ఐశ్వర్య సంపన్నులు, బలశాలులూగా జీవింపుడు.

ఇత్థం తయోర్వరం దత్వా విశ్వకర్మాణ మబ్రవీత్ ।
అనయోః సుఖవాసార్థం పురం వానరయోర్వరం ॥ 18

ఇలా వారిద్దరికి వరమును అనుగ్రహించి. శంకరుడు విశ్వకర్మునికి ఇలా ఆజ్ఞాపించెను. ఈ ఇద్దరు వానరులు సుఖవాసమునకు ఉత్తమ పురమునొకటిని,

రచయేతి ముదాజ్ఞాప్య ధ్యానగమో భవత్ప్రభుః ।
విశ్వకర్మా గిరీశాజ్ఞాం ధృవా శిరసి బుద్ధిమాన్ ॥ 19

నిర్మించుమని సంతోషముగా తెలిపి, ప్రభువు, స్వయం ధ్యానమున మునిగెను. గిరిజేశుని ఆజ్ఞను విశ్వకర్ముడు శిరోధారణచేసి.

రచయామా కిష్కింధపురం దేవపురోపమం ।
రాజ్యేభిషిచ్య విధివద్పాలనం బలశాలినం ॥ 20

దేవనగరికి సరిసమానముగా కిష్కిందా నగరమును రచించెను. బలశాలియగు వాలికి విధిపూర్వకముగా పట్టాభిషేకము చేసి రాజ్యమున నిలిపెను.

జగామ విశ్వకర్మాపి స్వర్గలోకం ముదాన్వితః ।
కిష్కింధాం పాలయామాస వాలీబలసమన్వితః ॥ 21

తనకార్యమును ముగించిన దేవశిల్పి విశ్వకర్ముడు సంతసముగా స్వర్గమునకు వెడలెను. బలశాలియైన వాలి. తన సైన్య బలముతో కిష్కింధను పరిపాలించెను.

హనుమన్నల, నీలాది కపివర్యై ర్మహత్మభిః ।
సుగ్రీవో యువరాజో భూదగ్రజస్య మతేస్థితః ॥ 22

హనుమ, నల, నీలాది కపివరేణ్యుతో గూడి అగ్రజుని అభిప్రాయము వలె యువరాజుడై అతనితో గూడి యుండెను.

ఏవం వాలిని కిష్కింధాం పాల్యమానే మహాబలే ।
ఏకదా రాక్షసోభ్యేత్య దుంధభిర్నామ దుర్మదః ॥ 23

ఈ విధముగా వాలి కిష్కిందను పాలించుచుండగా ఒకసారి దుర్మదుడైన దుంధుబి యను రాక్షసుడు

వాలినా యుద్ధమాకాంక్షన్ జగర్జన నగరాంతికం ।
తచ్ఛృత్వా సహమానో సావాలీ బలవతాం బలీ ॥ 24

నగర సమీపమునకు వచ్చి యుద్ధాకాంక్షియై గట్టిగా గర్జించెను. దానిని విని సహనము గోల్పోయి బలిష్టులందు బలశాలియైన వాలి.

యుద్ధాయ నిర్యయౌ తూర్ణం సుగ్రీవ సహితః పురాత్ ।
ప్రవృత్తః సమరోభీమో దైత్యవానర యోర్మహాన్ ॥ 25

విల్లంబులతో సుగ్రీవ సమేతుడై యుద్ధమునకు సిద్ధుడై, నగరము నుండి వెడలెను. దైత్య వానరులందు మహా భీమభయంకర యుద్ధము సంఘటించెను.

ముష్టిభిర్నఖదంతైశ్చ పర్వతానొకపైరపి ।
తద్యుద్ధమభవ ద్ఘోరం వృత్ర - వాసవయోర్వివ ॥ 26

ముష్టితో గ్రుద్దుచూ, గోళ్లతో పరచుచూ, పళ్లతోకరచుచూ, పర్వతములనెత్తి పరస్పర పైవేయుచూ, జరుగుచున్న ఆ ఘన ఘోర యుద్ధము ఇంద్ర - వృత్తాసురుల నడుమ యుద్ధమువలె యుండెను.

వాలినో బలవేగం సదుందభిః సోదు మక్షయః ।
పాలాయమానః సంత్రస్తః ప్రవిశేష గిరేర్గుహారి ॥ 27

మీరపుడే మమ్మల్ని దుఃఖసాగరముచే పారుచేసి యున్నారు మీరే మా గురువులు" వారి మాటలను విని కరుణాన్వితుడైన నారదుడు.

ఉపాదిదేశ సర్వేశ విరూపాక్ష మహామనుం ।
ఉపదిష్టౌ నారదేన క్షేత్రేస్మిన్ పుణ్యకాననే ॥ 14

సర్వేశ్వరుడైన విరూపాక్షుని మహామంత్రమును ఉపదేశించెను. నారదులచే ఉపదేశము నొంది వాలి – సుగ్రీవులు ఆ పుణ్యక్షేత్ర మహాకాననమున

శ్రీవిరూపాక్ష ముద్దిశ్య తపశ్చ కృతాదరాత్ ।
ఉపవాస కృశా దాంతౌ సదా ధ్యానపరాయణౌ ॥ 15

విరూపాక్షుని గూర్చి బహు ఆదరముగా తపము చేసిరి. ఉపవాసము చేస్తూ, అరిషడ్వర్గములను జయించినవారై సర్వదా ధ్యానమగ్నులై యుండెడి వారు.

కేన తుష్టో మహాదేవ ప్రత్యక్షో భూదుమాధవః ।
ఉవాచ సుధాసారైః సేచయన్నివ సూక్తిభిః ॥ 16

దానిచే సంతుష్టుడైన ఉమాధవుడు ప్రత్యక్షుడై అమృతము కురిపించు మధుర వాణితో వారిని పలుకరించెను.

భో! వత్సౌ భువనఖ్యాత వీర్యౌ వానర పార్థివౌ ।
యువా మైశ్వర్య సంపన్నౌ భవతం బలశాలినౌ ॥ 17

ఓ వత్సులారా! మీరిద్దరూ లోకమున కీర్తినొంది వానర రాజులై. ఐశ్వర్య సంపన్నులు, బలశాలులూగా జీవింపుడు.

ఇత్థం తయోర్వరం దత్త్వా విశ్వకర్మాణ మబ్రవీత్ ।
అనయోః సుఖవాసార్థం పురం వానరయోర్వరం ॥ 18

ఇలా వారిద్దరికి వరమును అనుగ్రహించి. శంకరుడు విశ్వకర్మునికి ఇలా ఆజ్ఞాపించెను. ఈ ఇద్దరు వానరులు సుఖవాసమునకు ఉత్తమ పురమునొకటిని,

రచయేతి ముదాజ్ఞాప్య ధ్యానగమో భవత్ప్రభుః ।
విశ్వకర్మా గిరీశాజ్ఞాం ధృవా శిరసి బుద్ధిమాన్ ॥ 19

నిర్మించుమని సంతోషముగా తెలిపి, ప్రభువు, స్వయం ధ్యానమున మునిగెను. గిరిజేశుని ఆజ్ఞను విశ్వకర్ముడు శిరోధారణచేసి.

రచయామా కిష్కింధపురం దేవపురోపమం ।
రాజ్యేభిషిచ్య విధివద్పాలనం బలశాలినం ॥ 20

దేవనగరికి సరిసమానముగా కిష్కిందా నగరమును రచించెను. బలశాలియగు వాలికి విధిపూర్వకముగా పట్టాభిషేకము చేసి రాజ్యమున నిలిపెను.

జగామ విశ్వకర్మాపి స్వర్గలోకం ముదాన్వితః ।
కిష్కింధాం పాలయామాస వాలీబలసమన్వితః ॥ 21

తనకార్యమును ముగించిన దేవశిల్పి విశ్వకర్ముడు సంతసముగా స్వర్గమునకు వెడలెను. బలశాలియైన వాలి. తన సైన్య బలముతో కిష్కింధను పరిపాలించెను.

హనుమన్నల, నీలాది కపివర్యై ర్మహాత్మభిః ।
సుగ్రీవో యువరాజో భూదగ్రజస్య మతేస్థితః ॥ 22

హనుమ, నల, నీలాది కపివరేణ్యుతో గూడి అగ్రజుని అభిప్రాయము వలె యువరాజుడై అతనితో గూడి యుండెను.

ఏవం వాలిని కిష్కింధాం పాల్యమానే మహాబలే ।
ఏకదా రాక్షసోభ్యేత్య దుంధభిర్నామ దుర్మదః ॥ 23

ఈ విధముగా వాలి కిష్మిందను పాలించుచుండగా ఒకసారి దుర్మదుడైన దుంధుబి యను రాక్షసుడు

వాలినా యుద్ధమాకాంక్షన్ జగర్జన నగరాంతికం ।
తచ్ఛుత్వా సహమానో సావాలీ బలవతాం బలీ ॥ 24

నగర సమీపమునకు వచ్చి యుద్ధాకాంక్షియై గట్టిగా గర్జించెను. దానిని విని సహనము గోల్పోయి బలిష్టులందు బలశాలియైన వాలి.

యుద్ధాయ నిర్యయౌ తూర్ణం సుగ్రీవ సహితః పురాత్ ।
ప్రవృత్తః సమరోభీమో దైత్యవానర యోర్మహాన్ ॥ 25

విల్లంబులతో సుగ్రీవ సమేతుడై యుద్ధమునకు సిద్ధుడై, నగరము నుండి వెడలెను. దైత్య వానరులందు మహా భీమభయంకర యుద్ధము సంఘటించెను.

ముష్టిభిర్నఖదంతైశ్చ పర్వతానొకపైరపి ।
తద్యుద్ధమభవ ద్ఘోరం వృత్ర – వాసవయోర్వివ ॥ 26

ముష్టితో గ్రుద్దుచూ, గోళ్లతో పరచుచూ, పళ్లతోకరచుచూ, పర్వతములనెత్తి పరస్పర పైవేయుచూ, జరుగుచున్న ఆ ఘన ఘోర యుద్ధము ఇంద్ర – వృత్రాసురుల నడుమ యుద్ధమువలె యుండెను.

వాలినో బలవేగం సదుందభిః సోదు మక్షయః ।
పాలాయమానః సంత్రస్తః ప్రవిశేష గిరేర్గుహారి ॥ 27

వాలి మరియు దుందుభుల బలము మరియు పోరాడు వేగమును వర్ణింపనసాధ్యము. భయపడి పరిగెడుచున్న దుందుభి ఒక గిరియందలి గుహను ప్రవేశించగ, అతనిని చూసి

ప్రవిశన్తు సుగ్రీవమాహ వీరోలి ధైర్యవాన్ ।
అ సహాయోసురం యావదహం హత్వాబిలాద్బహిః ॥ 28

వీరుడు, ధైర్యవంతుడూ అయిన వాలి సుగ్రీవునితో ఇలా పలికెను. అసహాయకుడైన ఆ రాక్షసుని చంపి ఈ బిలము నుండి బయటికి

ఆగమిష్యామి తావత్త్వం ద్వారితిష్ఠ సురక్షకః ।
ఇత్యుక్త్వానుజం వాలీ ప్రవిశ్యబిలమాత్మవాన్ ॥ 29

వచ్చెదను. అంతవరకూ ఈ బిలద్వారమున సుగ్రీవుడా! నీవు రక్షకుడవై నిలువుము అని సోదరునికి చెప్పి వాలి బిలమును స్వయం ప్రవేశము చేసెను.

అమాసమసురేణా సౌ యుద్ధం చక్రేతి భైరవం ।
మాసాత్పరం గుహాద్వారాన్నిర్గతం రుధిరం బహు ॥ 30

ఒకమాస పర్యంతము రాక్షసునితో భీకర యుద్ధము చేసెనని అనిపించెను. నెల గడచిన పిదప బిలద్వారముచే అధికమగు రక్తము ప్రవహించసాగెను.

సుగ్రీవః శోణితం దృష్ట్వా గుహాయాం భయవిహ్వలః ।
అసురేణ హతోవాలీ మృతస్త చ్ఛోణితం ఖలు ॥ 31

సుగ్రీవుడు గుహనుండి వచ్చిన రక్తముచూసి భయ విహ్వలుడై అసురునిచే అగ్రజుడై వాలి హతుడైనని ఇది అతని రక్తమేనని భావించెను.

ఇతి మత్వాతి దుఃఖార్తః శిలయాగహ్వ రాననం ।
పిదాయ పురమాగత్య చక్రే తసౌర్ధ్వదైహికం ॥ 32

అధికశోకాన్వితుడై గుహద్వారమును శిలతో మూసి నగరమునకు వచ్చి అతని పేరుతో ఔర్ధ్వ క్రియలను చేసెను.

ఆలోచ్య మంత్రిణః సర్వే జాంబవత్ప్రముఖాస్తదా ।
అనిచ్ఛంతం చ సుగీవం చక్రుః సామ్రాజ్య నాయకం ॥ 33

జాంబవత మొదలగు ప్రముఖ మంత్రులు సమాలోచన చేసి, సుగ్రీవునకి ఇష్టము లేకున్ననూ బలవంతముగా సామ్రాజ్య నాయకుని చేసిరి.

విహత్యతరసా వాలీ దైత్యం నిర్గంతు మాయయా ।
గుహాపిసద్ధ పాషాణం దృష్ట్వా క్రోధ సమన్వితః ॥ 35

వాలి రాక్షసుడి సంహరించి గుహ నుండి బయటికి రావడానికై వేగముగా వచ్చెను కాని గుహద్వారమును మూసియున్న, శిలను చూసి కోపోద్రిక్తుడయ్యెను.

పదానిహత్య నిస్సార్య తచ్ఛిలం ప్రాపపత్తనం ।
రాజ్యాభిషిక్తి మనుజం దృష్ట్వా రుషః కపీశ్వరః ॥ 36

కాలితో తన్ని ఆ శిలను బ్రద్దులు గొట్టి నగరమునకు వచ్చెను. రాజ్యభీషక్తుడైన సోదరుని చూసి కపీశ్వరుడైనవాలి.

ఉవాచ భర్త్సయన్ధూర్తరే వానర దుర్మతే ।
అంతర్మయి ప్రవిష్టే త్వం పదాయశిలయా గుహం ॥ 37

